RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి




8లో

జర్నలిస్టుల సమస్యలపై అవసర మైతే జంగ్ సైరన్



2లో

కులగణనకు తెలంగాణ
**రోల్ మోడల్**

తమ డిమాండ్‌కు కేంద్రం తొలగ్గింది

విపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :230 | గురువారం 01 మే 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

# కులగణనకు సై

జనాభా లెక్కలతో పాటే వివరాల సేకరణ

రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిర్ణయం

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే తొలిసారి

విపక్షపాలిత రాష్ట్రాల ప్రక్రియపై కేంద్రం పెదవి విరుపు


మా ఒత్తిడి పనిచేసింది: ప్రతిపక్షం

నిర్దిష్ట గడువుతో పూర్తిచేయాలని సూచన


**న్యూఢిల్లీ:,మనసాక్షి:** దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్‌లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల

మిగతా 2లో




దేశంలో త్వరలో మొదలయ్యే జనాభా లెక్కల సేకరణతోపాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీపీఏ) సమావేశం దీనికి ఆమోదముద్ర వేసింది.



2లో

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

అలోక్ జోషి ఛైర్మన్‌గా నియామకం



2లో

## తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

విభజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్ విచారణ చేసి తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు



2లో

## కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

కాంగ్రెస్ ఏనాడూ నిర్వహించలేక పోయింది మోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు కేంద్రమంత్రి బండి సంజయ్



## చార్‌ధామ్ యాత్ర ప్రారంభం

దేశంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైంది. అక్షయ తృతీయ నేపథ్యంలో బుధవారం ఉత్తరాఖండ్ ఉత్తర్‌కాశీ జిల్లా గఢ్‌వాల్‌లోని గంగోత్రి, యమునోత్రి ఆలయ ద్వారాలను తెరిచారు. సంప్రదాయ పూజల నడుమ ఈ రెండు ఆలయాల తలుపులు వరుసగా ఉదయం 10.30, 11.55 గంటలకు తెరుచుకున్నాయి.

## కాళేశ్వరంపై విమర్శలు మానండి

నిరుపయోగ ప్రాజెక్టుగా చిత్రీకరణ తగదు

ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి

**నిజామాబాద్,మనసాక్షి:** తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించిందని, కానీ కాంగ్రెస్ పాలకులు దీనిని విఫల ప్రాజెక్టుగా చూపాలని చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కాళేశ్వరం ద్వారా మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరించిందని, ఎండా కాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగిందని అన్నారు.



ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్ల దరిద్రం వదలిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటాయని అన్నారు.




2లో

## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి

# తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

మళ్లీ మమ్మెలనే విలన్ అంటావా

ఏం చేస్తున్ఆమో..చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది

కెసిఆర్ విమర్శలను తిప్పికొట్టిన సిఎం రేవంత్


పదేళ్లూ అధికారంలో మేమే ఉంటాం..'తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా? మరో పదేళ్లు దోచుకోవడం ఆగిపోయిందన్న అక్కసుతో తెలంగాణ ఆగమైందని అంటారా?' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే హక్కులేదన్నారు.



2లో

## గ్రూప్-1పై సింగిల్ బెంచ్ విచారణ

**హైదరాబాద్,మనసాక్షి:** గ్రూప్-1 పరీక్షల వ్యవహారంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం సైతం బుధవారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ.. వరుస హాల్‌టికెట్ల వారికి ఒకే మార్కులు వచ్చాయని, నిర్దేశించిన సమయానికి ప్రొవిజనల్ మార్కుల జాబితా ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. 20 రోజుల తర్వాత తుది మార్కులు వెల్లడించారని, ఆ 20 రోజుల్లో అవకతవకలు జరిగాయనే అనుమానంగా ఉందన్నారు. పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం.. మూల్యాంకన ప్రక్రియ గురించి టీజీపీఎస్సీని వివరాలు అడిగి తెలుసుకుంది. తెలుగులో రాసిన అభ్యర్థులకు ఎలా మార్కులు వేశారని ప్రశ్నించింది. తెలుగులో రాస్తే తక్కువ మార్కులేశారన్న ఆందోళన ఉంది. జవాబులకు సంబంధించి ఏదైనా కీ పేపర్ ఉంటుందా? తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల కీ ఇచ్చారా?' అంటూ టీజీపీఎస్సీకి ప్రశ్నలు సంధించింది.



మార్కులు, హాల్ టిక్కెట్ వివరాలు ఇవ్వాలని ఆదేశం

విచారణ నేటికి వాయిదా

కాగా.. కమిషన్ స్పందిస్తూ ఎవాల్యుయేటర్లకు ఎలాంటి కీ ఇవ్వలేదని తెలిపింది. రాతపూర్వక పరీక్ష కావడంతో కీ ఇవ్వడం కుదరదని, జవాబు పత్రాలు దిద్దిన వారు ఆయా సబ్జెక్టుల్లో నిపుణులని కోర్టుకు వివరణ ఇచ్చింది. అయితే, తెలుగులో ఎంతమంది రాశారో, ఎంత మంది ఎంపికయ్యారో వారి వివరాలు ఇవ్వాలని టీజీపీఎస్సీని కోర్టు ఆదేశించింది. ఈ పరీక్షతోపాటు- గత గ్రూప్-1 అభ్యర్థుల సమాచారం కూడా ఇస్తామని టీజీపీఎస్సీ తెలిపింది. చాలా ఏళ్లుగా నిరుద్యోగులు గ్రూప్ - 1 కోసం ఎదురుచూస్తున్నారని, ఆలస్యం లేకుండా విచారణ ముగించాల్సి ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## మోహన్ బాబుకు సుప్రీం షాక్

**న్యూఢిల్లీ ,మనసాక్షి:** సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్‌బాబు.. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది..

ఇక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. ధర్నా జరిగినప్పుడు వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా..? అని మోహన్‌బాబు తరఫు న్యాయవాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.. అయితే, తాను కాలేజీ నడుపుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని.. ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియామవాళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం తాము చేసిన ధర్నా ఎంసీసీ పరిధిలోకి



రాదని.. చార్జషీట్‌లోనూ ఎంసీసీ ఉల్లంఘన కేసు తమపై మోపారని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు మోహన్ బాబు తరపు న్యాయవాది.. అయితే, ఈ కేసులో తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

న్యూఢిల్లీ: కులగణన చేపట్టాలన్న తమ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కింపుతో పాటు- కుల గణన చేస్తామని బుధవారం సంచలన ప్రకటన చేసింది. అయితే, ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కాంగ్రెస్ ఒత్తిడి మేరకే కేంద్రం తలొగ్గిందని, కుల గణనకు అంగీకరించిందని ఆయన అన్నారు. మేము కుల గణన నిర్వహిస్తామని పార్లమెంట్‌లో చెప్పాము. 50 శాతం రిజర్వేషన్ పరిమితిని కూడా రద్దు చేస్తామని అన్నాము. నరేంద్రమోడీ కేవలం 4 కులాలు ఉన్నాయని మాత్రమే చెప్పేవారు. ఏం జరిగిందో తెలియదు కానీ, 11 ఏళ్ల తర్వాత కులగణనను ప్రకటించారని అన్నారు. కులగణనపై ఎంత -టైమ్ పడుతుందో కావాలని, దీనిపై మరింత తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని, తెలంగాణ కుల గణన కేంద్ర ప్రభుత్వానికి ఒక నమూనాలా, బ్లూ ప్రింట్‌గా మారవచ్చని ఆయన అన్నారు. కుల గణనకు ఈ ప్రభుత్వానికి మేము మద్దతు ఇస్తున్నామని, కుల గణనకు రెండు ఉదాహరణలు ఒకటి తెలంగాణ, రెండోది బీహార్ అని, ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉందని రాహుల్ చెప్పారు. కుల గణన ద్వారా రిజర్వేషన్లు మాత్రమే కాదని, కొత్త అభివృద్ధి నమూనాను తీసుకురావడమే తమ దృక్పథమని అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు వారి భాగస్వామ్యం ఎంత అనేది కుల గణన ద్వారా కనుగొనబడుతుందని చెప్పారు. ఆర్టికల్ 15(5) ప్రకారం, ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు ఇప్పటికే చట్టంగా ఉందని, ఎన్డీయే బీజేపీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలని రాహుల్ గాంధీ కోరారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు.

## తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

న్యూఢిల్లీ:తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది.

ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో ఈ పిటిషన్ దాఖలైంది.

డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీంకోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై విస్తృతంగా వాదనలు చేసింది. పిటిషనర్ తరఫున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు-, తెలంగాణలో 119 సీట్లు- ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచితే, ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మరింత సమర్ధవంతంగా ఉంటుందని వాదించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు విన్న ఎన్నికల సంఘం తమ స్థానాన్ని సమర్థించుకుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం, 2026 తర్వాత జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని

వారు వాదించారు. అంతకుముందు సీట్ల పెంపు కోసం రాజ్యాంగ సవరణ అవసరమని, ఇది సంక్లిష్టమైన పక్రియ అని పేర్కొన్నారు.

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

న్యూఢిల్లీ:కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని ఛైర్మన్‌గా నియమించారు. జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్ట్రన్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మాంటీ- ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది. అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రి-టైరైన బీ వెంకటేష్ వర్మ కూడా ఈ బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాలపై నైపుణ్యం బోర్డుకు అదనపు సేవలను అందించనున్నారు. అలోక్ జోషి వంటి అనుభవజ్ఞులైన నేత ఛైర్మన్‌గా ఉండటం వల్ల ఈ బోర్డు నిర్ణయాలు బహుముఖ సభ్యుల నైపుణ్యం ఉన్న ఈ బోర్డు విభిన్న దృక్కోణాలతో సమస్యలను పరిశీలించే సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది. సైనిక, పోలీస్, విదేశాంగ వ్యవహారాల్లో అనుభవం ఉన్న ఈ సభ్యులు కలిసి దేశ భద్రతా విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు- ద్వారా కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతపై తన నిబద్ధతను మరోసారి గుర్తు చేస్తుందని చెప్పవచ్చు.ఈ బోర్డు ఏర్పాటు దేశ భద్రతా వ్యవస్థలో ఒక కీలక నిర్ణయంగా చెప్పవచ్చు.

# కులగణనకు సై



వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల పక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం

రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్



**హైదరాబాద్:** భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు-న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో,

కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

# రవీంద్రనాథ్ రెడ్డి సేవలు అమోఘం.



రామసముద్రం, ఏప్రిల్ 30, మనసాక్షి

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం తిరుమల రెడ్డి పల్లె గ్రామానికి చెందిన సి. రవీంద్రారెడ్డి ఆర్టీసీ సంస్థలో కండక్టర్ గా పని చేస్తూ పదవీ వివరణ పొందిన రవీంద్రనాథ్ రెడ్డి సేవలు అమోఘమని డిపో మేనేజర్లు ఎంవి రమణారెడ్డి, అమర్ నాథ్ లు తెలిపారు. బుధవారం ఆర్టీసీ డిపోలో పదవి విరమణ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి ను ఘనంగా సన్మానించారు. కండక్టర్ గా తన విధులను చక్కగా నిర్వర్తించారని కొనియాడారు. మదనపల్లి, తిరుపతి

,కుప్పం పలమనేరు డిపోలో కండక్టర్ గా పనిచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు, ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ



హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి

ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు.

2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

## కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

హైదరాబాద్: దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు- కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు.

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించనే లేదు. కేవలం ఓటు- బ్యాంకు రాజకీయాల కోసమే కులగణన అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతుందే తప్ప ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. మోడీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతే అయితే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

తెలంగాణసహా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన ఈ కులగణన సర్వేలో పారదర్శకత లేనేలేదని అన్నారు. రాజకీయ లబ్ది కోసమే సర్వేలు నిర్వహిస్తూ తమకు అనుకూలమైన కులాల జనాభా పెంచుతూ, ఇతర కులాల జనాభాను తగ్గించే చూపే ప్రయత్నం చేశాయని.. తద్వారా సమాజంలో కులాల మధ్య కుమ్మలాటలు, అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ- రాబోయే జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చాలని ఈరోజు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కేంద్ర నిర్ణయాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు స్వాగతిస్తూ సహకరించాలని విజ&ఝప్తి చేస్తున్నట్లు- తెలిపారు.

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

న్యూఢిల్లీ:కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని ఛైర్మన్‌గా నియమించారు. జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్ట్రన్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్,

రియర్ అడ్మిరల్ మాంటీ- ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది. అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రి-టైరైన బీ వెంకటేష్ వర్మ కూడా ఈ బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాలపై నైపుణ్యం బోర్డుకు అదనపు సేవలను అందించనున్నారు. అలోక్ జోషి వంటి అనుభవజ్ఞులైన నేత ఛైర్మన్‌గా ఉండటం వల్ల ఈ బోర్డు నిర్ణయాలు బహుముఖ సభ్యుల నైపుణ్యం ఉన్న ఈ బోర్డు విభిన్న దృక్కోణాలతో సమస్యలను పరిశీలించే సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది.

సైనిక, పోలీస్, విదేశాంగ వ్యవహారాల్లో అనుభవం ఉన్న ఈ సభ్యులు కలిసి దేశ భద్రతా విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు- ద్వారా కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతపై తన నిబద్ధతను మరోసారి గుర్తు చేస్తుందని చెప్పవచ్చు.ఈ బోర్డు ఏర్పాటు దేశ భద్రతా వ్యవస్థలో ఒక కీలక నిర్ణయంగా చెప్పవచ్చు. ఎందుకంటే దేశం ఎదుర్కొంటు-న్న సవాళ్లు, అంతర్జాతీయ రాజకీయాలు, సైబర్ భద్రత, ఉగ్రవాద బెదిరింపులు వంటి అంశాలపై ఈ బోర్డు సమగ్ర విశ్లేషణలు, సలహాలు అందించనుంది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఆసుపత్రులు తనిఖీ



**ధర్మారం ,ఏప్రిల్ 30: మన సాక్షి:**

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అధికారులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ధర్మారం మండలంలోని దొంగతుర్తి, ఖిలా వనపర్తి, శాయం పేట, నంది మేడారం గ్రామాలలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఖిలా వనపర్తి గ్రామంలో పల్లె దవాఖాన, నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.

కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే మిల్లులోకి తరలించేందుకు అవసరమైన మేర వాహనాల సంఖ్య పెంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ఖిలా వనపర్తి పల్లె దవాఖానా పరిధిలో గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ గా ఏ.ఎన్.ఎం.లు చెక్ అప్ నిర్వహించి అవసరమైన టీకాలు వేసుకునేలా చూడాలని అన్నారు. నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ పరిశీలించి, ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా రిజిస్టర్ అయ్యేలా చూడాలని అన్నారు.

అనంతరం బంజెరూ పల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరు చేసిన 71 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో నాణ్యమైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం 400 ఫీట్లకు తక్కువ కాకుండా 600 ఫీట్ల లోపు ఇండ్ల నిర్మాణం లో 4 విడతల లో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం విడుదల చేయడం జరుగుతుందని,పనులు ప్రారంభించనీ లబ్ధి దారులను వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీడీ .హౌసింగ్ రాజేశ్వర్ , తహసిల్దార్ వకీల్ , వైద్యులు డాక్టర్ అనుదీప్, డాక్టర్ సుష్మిత , మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగన్న, కాంగ్రెస్ నాయకులకు కొత్త నరసింహులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు



**టేక్మాల్,ఏప్రిల్ 30,మన సాక్షి:**

బసవేశ్వరుడు లింగాయుత ధర్మ సృష్టికర్త, మహాత్మా బసవేశ్వరుడు మహా మానవతావాది, సంఘ సంస్కర్త, కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థను రూపుమాపడానికి 12వ శతాబ్దంలోనే పూనుకున్న సాంఘిక విప్లవకారుడని వక్తలు కొనియాడారు. బుధవారం తీక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామాల్లో బసవ జయంతిని పురస్కరించుకొని నూతనంగా బసవేశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన చేశారు. టేక్మాల్ లో బసవ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బసవేశ్వరుడు లింగాయుత ధర్మ సృష్టికర్త మహాత్మా బసవేశ్వరుడు మహా మానవతావాది సంఘసంస్కర్త కుల మత వర్గ వర్ణ వ్యవస్థను రూపుమాపడానికి క్రీ.శ 12వ శతాబ్దంలోనే పూనుకున్న సాంఘిక విప్లవకారుడు అని స్త్రీ పురుష అసమానతలను తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయవాది.సతీసహగమనం వంటి దురాచారాలను ఎదుర్కొనేందుకు ఆనాడే కృషిచేశాడు.ఇందులో వీరశైవ లింగాయుత్ సమాజం సంఘం సభ్యులు, ఆయా పార్టీల నాయకులు గ్రామస్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జిని కలిసిన పేట బార్ అసోసియేషన్ సభ్యులు



**నారాయణపేట టౌన్ ఏప్రిల్ 30, మన సాక్షి :**

హైకోర్టు పోర్ట్ పోలియో జడ్జి మధుసూదన్ రావును బుధవారం నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, జాయింట్ సెక్రటరీ అమిరొద్దిన్ కలిసి వేసవి విందుకు ఆహ్వానించారు. అలాగే నారాయణపేట కోర్టులో ఎస్సీ,ఎస్టీ,వినియోగదారుల , ఇ డి జే కోర్టులు రావాల్సి ఉందని వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు మధుసూదన్ రావు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

# పదిలో సత్తా చాటిన మల్లాపూర్ గురుకుల విద్యార్థులు

**ధర్మారం ఏప్రిల్ 30, మన సాక్షి:**



ధర్మారం మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, బుధవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఎస్ దేవసేన తెలిపారు. అందులోనుండి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులు ఎస్ మధుమిత 600లకు 555మార్కులు, బి వైభవి 600లకు 550 మార్కులు, ఎం నిహారిక 600 లకు 536 మార్కులు, ఈ నిఖిత 600లకు 532 మార్కులు సాధించారు. విద్యార్థుల ఫలితాల పట్ల ప్రిన్సిపల్ దేవసేన, వైస్ ప్రిన్సిపల్ మాధవి, శ్రీలత, ఉపాధ్యాయులు అభినందించారు.

# పది ఫలితాలలో శ్రీగాయత్రి టేక్నా స్కూల్ ప్రభంజనం



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 30, మన సాక్షి :**

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ గాయత్రి టెక్నా స్కూల్ ప్రభంజనం సృష్టించిందని స్కూల్ చైర్మన్ మధుసూదన్, డైరెక్టర్ సమే, సిఈవో సర్వేష్, ప్రిన్సిపల్ రచనాలు పేర్కొన్నారు.బుధవారం విడుదలైన ఎస్ఎస్ సి ఫలితాలలో రాజేంద్రనగర్ పరిధిలోని మణికొండ శ్రీ గాయత్రి టెక్నా స్కూల్ వంద శాంతం ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం. సిఈవో డైరెక్టర్, ప్రిన్సిపల్ అభినందనలు తెలియాజేసి పుష్ప గుచ్చాలతో సత్కరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్ఎస్ సీ పరీక్షలలో శ్రీ గాయత్రి టెక్నా స్కూల్లో 44 మంది విద్యార్థులో అందరు పాసు కావడం జరిగిందని 10/10 జిపిఎ 7 మంది విద్యార్థులు, 9 జిపిఎ 17 మంది విద్యార్థులు 8 జిపిఎ 14 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.అత్యుత్తమ ఉపాధ్యాయ బృందంతో, ఆధునాతన పద్ధతిలో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నామని తెలియజేశారు.. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చడానికి కృషి చేస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

# మహాత్ముడు బసవేశ్వర స్వామి



**జగిత్యాల,ఏప్రిల్ 30,మన సాక్షి:**

సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతకు వ్యతిరేకంగా బసవేశ్వర స్వామి పోరాడారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు బుధవారం జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపు బసవ కూడలి వద్ద గల జగద్గురువు మహాత్మ బసవేశ్వర స్వామి విగ్రహానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పూలమాలలు వేసి బసవేశ్వర స్వామి జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని తెలిపారు.సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది జగద్గురువు మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,స్థానిక లింగాయతుల సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి హెల్పర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 30, మన సాక్షి**



జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డులోని అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న హెల్పర్ చింత లక్ష్మి అనారోగ్యంతో మరణించింది. అంగన్వాడి హెల్పర్ చింత లక్ష్మి భౌతిక కాయంకు బుధవారం నారాయణపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వెంకటమ్మ ,సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ పూలమాలవేసి నివాళులర్పించారు.55 సంవత్సరాలు కూడా నిండని అంగన్వాడి హెల్పర్ చింత లక్ష్మి అనారోగ్యంతో మరణించడం బాధాకరమన్నారు.అనంతరం ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ ద్వారా అంత్యక్రియల ఖర్చులకు (10,000/- ) పదివేల రూపాయలు నగదను వారి కుమారులకు అందజేశారు.వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి అనుకోని సంఘటనతో ఆందోళన చెందావొద్దని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.చింతా లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించినవారిలో అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ, జూనియర్ అసిస్టెంట్ చారి, అంగన్వాడి టీచర్లు సుజాత, అంబికా, కన్యాకుమారి, ఉమాదేవి తదితరులు ఉన్నారు.

# ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 30, మన సాక్షి :**

సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వరుడనీ అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లో ఘనంగా మహాత్మా బసవేశ్వర 892 వజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి అడిషనల్ కలెక్టర్ పూలమాలలు వేశారు. అలాగే సరాఫ్ బజార్ బసవేశ్వర స్వామి దేవాలయంలో బసవేశ్వర జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశాడన్నారు. సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరికీ సమాన హక్కుల కోసం కృషి చేశాడనీ తెలిపారు. ఆయన వచనాలతో సమాజంలో సాంఘిక చైతన్యం కోసం పాటుపడ్డాడన్నారు. కర్ణాటక రాష్ట్రం విజయపుర జిల్లాలో జన్మించినాడని తెలిపారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్,డిపిఆర్ఓ రషీద్, అగ్రికల్చర్ అధికారి జాన్ సుధాకర్, ఆర్ వి ఎల్ ఎల్ బి జిల్లా అధ్యక్షుడు ఆవుటి రవికుమార్, కే మల్లికార్జున్, గందే రవికాంత్, అరకంచి రవి కుమార్, బర్మా నాగభూషణం, కన్న శివకుమార్, డాక్టర్ సచిన్ మంగలిగి, పొగాకు శంకరన్న, మల్లికార్జున్, ల్యాబ్ శివకుమార్, లిక్కి రఘుబాబు, సంతోష్, ఆకుల రాజేష్, బుక్క రాజు, సందీప్, గాలి లోకేష్, సులిగం సురేష్, గందె సుమిత్ తదితరులు పాల్గొన్నారు.


# డిఈవోను సన్మానించిన ఉపాధ్యాయ నాయకులు

**జగిత్యాల,ఏప్రిల్ 30,మన సాక్షి:**



పదవ తరగతి వార్షిక ఫలితాల్లో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా నాలుగవ స్థానం సాధించడంతో జిల్లా విద్యాశాఖాధికారి కేలోత్ రాము నాయక్ ను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు నూనావత్ రాజు యస్.సి.యస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు నకుమల్ల నర్సయ్య, బి.టి.ఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు దూమాల శంకర్ బాబు లు ఘనంగా శాలువాతో సన్మానించి శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ సత్యప్రసాద్ ప్రత్యేక చొరవతో, సహకారంతో విద్యాశాఖాధికారి బాధ్యతలు స్వీకరించిన నుండి జిల్లా విద్యాశాఖను అన్ని రంగాల్లో ముందుండేందుకు అవిరళ కృషి చేస్తుండడంతో, పదవ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకై ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయడం, విస్తృత పర్యటనలు, సందర్శనలు చేరడంతో అలాగే పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించడంతో రాష్ట్రంలో నాలుగ స్థానం నిలిచినదని పేర్కొంటూ అభినందనలు తెలియజేసినట్లు వారు తెలిపారు.

# మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ



**ధర్మారం, ఏప్రిల్, 30: మన సాక్షి:**

నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష .ఫీల్డ్ లెవల్లో అందుతున్న వైద్య సేవల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆన్ సీడ్ స్క్రీనింగ్ పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అనుదీప్, డాక్టర్ సుస్మిత, మండల రెవెన్యూ అధికారి ఎండి వకీల్ ఉన్నారు. అదేవిధంగా దొంగతుర్తి వనపర్తి పిఎసి వద్ద కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ చేశారు, శాయంపేట, మేడారం ప్రాంతంలో ఆకస్మాతానికి చేశారు, వారి వెంట కాంగ్రెస్ నాయకుడు మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరిక లింగయ్య, రైతులు పాల్గొన్నారు,

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన: జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల,ఏప్రిల్ 30,మన సాక్షి:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో పాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలి అని అన్నారు.అలాగే, ట్యాబ్ డేటా ఎంట్రీ నమోదు, లారీ ట్రక్ సెట్ తప్పనిసరిగా ఎంట్రీ చేయాలన్నారు. ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఎంత ధాన్యం వస్తుందనీ ఒక్కో లారీలో ఎన్ని బస్తాలు అనే వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలి అని సూచించారు.ధాన్యం సెంటర్లలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఉంచాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, నీటి సదుపాయం, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో పనులు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డివిజనల్ అధికారి మధుసూదన్ మండల తహసిల్దార్ రమేష్ ఇతర సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 30,మన సాక్షి:**

భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం "భూ భారతి" చట్టాన్ని తీసుకొచ్చిందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ప్రజలందరూ చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరి ష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి నర్సింహ రెడ్డి అన్నారు. బుధవారం జోనల్ కార్యాలయంలో భూభారతి పై రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ,ఎం.ఆర్.ఓ,శేరిలింగంపల్లి కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను డివిజన్,మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు. ధరణి బూతాన్ని బంగాళాఖాతంలో కలిపి కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , రెవెన్యూ శాఖ మంత్రి.పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ డివిజన్లలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు అలీ,జహంగీర్, నాయకులు కట్ల శేఖర్ రెడ్డి,మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సునీత ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,నాయకులు జవీద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తుక్కాపూర్ లో ఘనంగా బసవ జయంతి



**కొల్చారం, ఏప్రిల్ 30,మన సాక్షి:**

మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో బుధవారం వీరశైవ లింగయత్ ల ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర 892 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జగద్గురు మహాత్మ బసవేశ్వరుని చిత్ర పటానికి పూలమాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టడం జరిగింది. అనంతరం టేక్మాల్ సిద్దప్ప మాట్లాడుతూ సమాజం లో లింగ,వర్ణ, కులం లాంటి బేధాలు ఉండకూడదనే బసవేశ్వరుడు కుల నిర్మూలన కోసం పోరాడిండ ని తెలిపారు. వీర శైవులను విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి బసవేశ్వరుడని కొనియాడారు. లింగాయత్ సమాజాన్ని ఓబీసీ లో కలపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మల్లప్ప, దొడ్ల ఆంజనేయులు,శివప్ప సతీష్ కుమార్, టేక్మాల్ శివ శంకర్, దొడ్ల వీరేశం, దొడ్ల జైపాల్, టేక్మాల్ సిద్దప్ప, ఆరె దత్తు రావు,ఆయిలి శేఖర్, దొడ్ల సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దాహం తీర్చిన తహసిల్దార్



**మందమర్రి రూరల్, మన సాక్షి:**

ప్రభుత్వ కార్యాలయంలో వేసవి దాహం తీర్చాలని సదుద్దేశంతో మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులకు విద్యార్థులకు అందరికీ బుధవారం రోజున జొన్న అంబలిని తహసిల్దార్ సతీష్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ఎండలు ఎక్కువగా ఉండడంతో తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బుధవారం ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు కార్యాలయానికి వచ్చిన వారందరికీ అంబలిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది బంటు శ్రీను. రహమాన్. సాయి రామారావు. లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధ్రువీకరణ పత్రాలకు వచ్చిన వారికి తగు సూచనలు చేశారు బ్రోకర్లను నమ్మి మోసపోవద్దని అన్నారు.దృవీకరణ పత్రాలు నిర్ణీత గడువులోపు ఇవ్వడం జరుగుతుందని అన్నారు నేరుగా ధ్రువీకరణ పత్రాలు పొందాల్సిన వ్యక్తులు మాత్రమే తమ వద్దకు వచ్చి ధ్రువీకరణ పత్రాలను పొందాలని అన్నారు. బ్రోకర్లను నమ్మి మోసపోయి అధికారులపై లేనిపోని ఆరోపణలు చేయవద్దని తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాల్లో 95.13 శాతం ఉత్తీర్ణత



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 30 మన సాక్షి :**

బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలో నారాయణ పేట జిల్లా 95.13 శాతం ఉత్తీర్ణతతో 19వ స్థానంలొ నిలిచినందుకు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ విద్యాశాఖను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.జిల్లాలో 572 మార్కులతో ప్రభుత్వ పాఠశాల, జడ్పీ పాఠశాల బహార్పేట్ కోస్గి విద్యార్థిని నిహారిక సాధించినది. జి పి హెచ్ ఎస్ శివాజీనగర్ పాఠశాల విద్యార్థిని 564, కేజీబీవీ నారాయణపేట విద్యార్థిని దివ్య 541, శివలీల 541 మార్కులు, అంకిత 534, మార్కులు సాధించినారు. కేజీబీవీ కృష్ణ విద్యార్థిని రేఖ 568 మార్కులను సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజు, సెక్టోరల్ అధికారులు రాజేంద్రకుమార్, నాగార్జున రెడ్డి, నర్మదా, ఆంజనేయులు, యాదయ్యశెట్టి, భానుప్రకష్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి, శాలిని, సునీత పాల్గొన్నారు.

# పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## పౌర హక్కులకు భంగం కలిగిస్తే శిక్షార్హులు: టేక్మాల్ ఎస్సై రాజేష్



**టేక్మాల్,ఏప్రిల్ 30,మన సాక్షి:**

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని టేక్మాల్ ఎస్సై రాజేశ్ తాసిల్దార్ తులసీరామ్ అన్నారు. బుధవారం టేక్మాల్ మండలంలోని ఎల్లుపేట గ్రామపంచాయతీ ఆవరణలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయని, భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవుతారన్నారు కుల మత వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం సోదరి భావంతో ఉండాలన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దళిత గిరిజనులకు నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ కల్పిస్తూ వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. అనంతరం తహసిల్దార్ తులసి రామ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఐక్యతతో శాంతియుతంగా సమానత్వంతో కలిసి మెలిసి ఉండాలని విద్యతోనే విలువలు పెరుగుతాయి కాబట్టి పిల్లలకు మెరుగైన విద్య అందేలా తల్లిదండ్రులు బాధ్యతలు చేపట్టాలన్నారు పిల్లల చదువులు మధ్యలోనే ఆపివేయకుండా వారిని ప్రోత్సహించి చదివిస్తే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పిస్తున్న పౌర హక్కులపై పూర్తి అవగాహన కలుగుతుందని గ్రామస్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఆర్ఐ సాయి శ్రీకాంత్ మండల సర్వేయర్ మహేష్ గ్రామ కార్యదర్శి మహేష్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి కమ్మరి జనార్దన్.షేక్ సదక్ కుమ్మరి లక్షయ్య జక్కులశేఖర్ అర్జున్ అనుషమ్మ చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విజయఢంఖ మోగించిన విజయరత్నా విద్యార్థులు..!

## పది ఫలితాలలో మరోమారు ప్రభంజనం




**మేడిపల్లి, ఏప్రిల్ 30,మన సాక్షి:**

రాష్ట్రం ప్రభుత్వం విడుదల చేసిన పది ఫలితాలలో విజయరత్న స్కూల్ విద్యార్థులు విజయ డంఖా మోగించారని స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా విజయరత్న స్కూల్ డైరెక్టర్స్ కె.విజయసేన రెడ్డి, ఎం.నరేంద్రనాథ్,ఎం.నర్సింహా రావు,కె.శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ఉప్పల్, మేడిపల్లి,పీర్జాదిగూడ,ఘట్కేసర్ పరిధిలో స్కూల్స్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో విజయకేతనాన్ని ఎగురవేసి శిఖరాగ్రాన నిలిచిందని అన్నారు. బి.నివేధిత 590,కె.భార్గవ్ యాదవ్ 588,సిహెచ్.లక్ష్మణ్ 588, సిహెచ్. రోహిత్ దత్త 588, ఎ.సిరి588లతో పాటు 580-589 (15 మంది విద్యార్థులు),570-579 (27 మంది విద్యార్థులు),560-569 (21 మంది విద్యార్థులు),550-559 (15 మంది విద్యార్థులు),540 మార్కులకు పైన (106 మంది విద్యార్థులు),500 మార్కులకు పైన (175 మంది విద్యార్థులు) మంచి మార్కులు సాధించినట్లు తెలిపారు. యాజమాన్య విద్య వార్షిక ప్రణాళికబద్ధమైన నియమాల సరళి, ఉపాధ్యాయ బృందం సమిష్టి మేధాసంపత్తి,మొక్కవోని విద్యార్థుల సంకల్పం,కఠోర శ్రమ, క్రమశిక్షణతో కూడిన అభ్యసన వల్లనే సాధ్యమైందని కొనియాడారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం చేపట్టిన నిర్ణయాలకు అనుగుణంగా ప్రణాళిక, తగిన వ్యూహాలు, మూల్యాకనంలోని మార్పులు చోటుచేసుకున్న కూడా విద్యార్థులలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకునే విధంగా యాజమాన్యం విద్యార్థులను తీర్చిదిద్దిందని అని తెలిపారు.విద్యార్థుల విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి కృత్షతలు తెలిపారు.

# పది ఫలితాల్లో సాయి మెరిట్ హై స్కూల్ రికార్డు విజయం



**ముదిగొండ ,ఏప్రిల్ 30 ( మన సాక్షి):**

తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలు బుధవారం విడుదల కాగా, మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన సాయి మెరిట్ హై స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆల్ టైం రికార్డు స్థాయిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి, 500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 24కు చేరుకోవడం గమనార్హం.ఈ విద్యాసంస్థకు చెందిన 49 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వారందరూ ఉత్తీర్ణతతో పాటు 100 శాతం ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారు. ఇందులో 550కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది ఉన్నారు. మధు గోపాల్ 566, వినోద 565, సుప్రియ 565, వైదేహి 562, యామిని 559, దీపిక 556, ప్రీతి సాధన 555, మార్కులు సాధించారు.ఈ విజయంతో సాయి మెరిట్ హై స్కూల్ స్థానికంగా మాత్రమే కాకుండా రాష్ట్ర స్థాయిలో మోడల్ విద్యాసంస్థగా గుర్తింపు పొందింది. సమర్థవంతమైన విద్యా నిర్వహణతో విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఈ సంస్థ కొనసాగుతోంది. ఈ విజయానికి సహకరించిన విద్యార్థులకు అలాగే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాల కరస్పాండెంట్ కందుల శంకరయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆధ్యాత్మిక విలువలతో కూడిన కుటుంబ జీవనం గొప్పది



**నారాయణపేట రూరల్, ఏప్రిల్ 30, మన సాక్షి:**

ఆధ్యాత్మిక విలువలతో కూడిన కుటుంబ జీవనం గొప్పదని శ్రీ బాల గారు మఠం పీఠాధిపతి శ్రీ అక్షరాభ్యా రామ ప్రియా తీర్థ స్వామి పేర్కొన్నారు. బుధవారం అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని 50 సంవత్సరాల ఉన్నోత్సవ వేడుకల్లో భాగంగా కోటకొండ నరసా చాలా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పంచామృత అభిషేకంతో పాటు కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం మూలరాముల సంస్థాన పూజ చేపట్టారు ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ధార్మిక ప్రసంగం గావించారు మానవుని నిత్యజీవితంలో కొంత సమయమైన ధార్మిక విలువలకు ప్రాధాన్యతనిస్తూ ఆధ్యాత్మిక దైవచింతన కొనసాగే విధంగా చూడాలన్నారు. భగవంతుని నీ సేవిస్తూ సన్మార్గంలో నడవాలన్నారు. భూ సంపదను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. విద్వాన్ తుప్పసకిరి ప్రహ్లాద చార్యులు భాగవత సప్తాహంలోని నాలుగవ స్కంధం సమగ్రంగా వివరించారు. అనంతరం మహారథోత్సవం, పల్లకి సేవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నరసాచాల సేవ సమితి సభ్యులు సీతారామారావు, జనార్దన్ రావు, ప్రభంజనం రావు, గోవింద తీర్థ స్వాములు శాంతానంద్ పురోహిత్, జయతీర్థ చారి, శ్రీనివాస్, భీమసేన చారి, హన్మేశ్, ప్రకాష్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష



**రామసముద్రం ఏప్రిల్ 30,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది అయిన ఏపీవో, ఈసీ, టిఏ లు మరియు ఏఫ్ లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా ఉపాధి హామీ వేతనదారులు సంఖ్యను ప్రతి గ్రామ పంచాయతీ నందు పెంచాలన్నారు , అలాగే ఫారం పాండ్స్ నిర్మాణం పైన మరియు పశువుల నీటి తొట్టెలు పైన చర్చించడం జరిగింది. పెండింగ్లో ఉన్న ఎన్ఆర్ఐజిఎస్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఏపీవో ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ,భానుప్రసాద్ ఏపీఓ ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

# "పదిలో" ప్రభుత్వ పాఠశాలల బాలికలదే ప్రభంజనం



**చింతపల్లి,ఏప్రిల్ 30,మన సాక్షి:**

చింతపల్లి మండలంలో మార్చ్ 2025న జరిగిన పదవ తరగతి పరీక్షల కు ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులు కలిసి మొత్తం 545 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. కాగా అందులో 540 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, 5 గురు విద్యార్థులు ఫెయిల్ కావడం జరిగింది. మండలంలో 7 జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ పాఠశాల, 3 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాశారు. మండలంలో బాలికలే ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించారు. మండలం ఫస్ట్ ర్యాంకర్ గా జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల వీటి నగర్ గొడకొండ్ల గ్రామానికి చెందిన విద్యార్థి ని శ్రీకృతి 600 మార్కులు గాను 554 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా గీతిక 547, మార్కులు సాధించి మండల రెండవ ర్యాంకులో నిలిచింది. వీరితోపాటు చందన 528 మార్కులు, రమాదేవి 522మార్కులు, సన 510 మార్కులు, ఎల్ మానస 508 మార్కులు టి మానస 505 మార్కులు సాధించి వీటి నగర్ పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు అన్వర్, బాల్ రెడ్డి, హెూలీ సుదీర్, శివ లీల, సౌజన్య, శ్రీవిద్య, లు ఆ పాఠశాలలోని విద్యార్థులు మంచిర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థులకు , సహకరించిన వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# మేడే విజయవంతం చేయాలి




**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 30, మన సాక్షి :**

మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జీ.వెంకట్రామిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.బలరాం పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో వారు మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న హక్కులన్నిటిని నేడు పాలకవర్గాలు హ వేస్తున్నారని విమర్శించారు.ఎంతో కొంత కార్మిక వర్గానికి మేలు 29 కార్మిక చట్టాలన్నీ సవరించి నాలుగు కార్మిక కోడ్లు యజమానులకు ప్రభుత్వాలకు అనుకూలంగా తీసుకొస్తున్నారని విమర్శించారు. కార్మికులను బానిసత్వంలోకి నెట్టె నాలుగు కార్మిక కోడ్లను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.మే డే స్ఫూర్తిని ముందుకు తీసుకొని పోవాలని కోరారు.జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో గురువారం ఉదయం 9 గంటలకే మేడే జెండా ఆవిష్కరణలు చేయాలని సభలను నిర్వహించాలని అంగన్వాడి, ఆశ ,మధ్యాహ్నం భోజన కార్మికులు, క్షేత్ర సహాయకులు, వివోఏ ,ఆర్పి లు, గ్రామపంచాయతీ, మున్సిపల్, భవన నిర్మాణ,హామాలి తదితర రంగాల కార్మికులకు పిలుపునిచ్చారు.

# 'పది'లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

**కనగల్ ఏప్రిల్ 30, మన సాక్షి:**





ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కనగల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదివిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఒక ప్రైవేటు పాఠశాల ఉండగా ఆయా పాఠశాలల్లోని విద్యార్థులు 338 మంది పదో తరగతి పరీక్ష రాయగా 321 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలో మొత్తంగా 95 శాతం ఉత్తీర్ణత నమోదయింది. కురంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థి పి. శ్రీకాంత్ 600 మార్కులకు గాను 583 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు.

టిఎస్ మోడల్ స్కూల్ విద్యార్థిని కే. కావేరి 529 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలువగా, ఏకశిల పాఠశాలలో చదివిన విద్యార్థిని టి. కీర్తి 522 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా పాఠశాలల వారీగా దోరేపల్లి హైస్కూల్లో చదివిన బీ. భవాని 518 మార్కులు, జి. యడవల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన సిహెచ్. కావ్యశ్రీ 499 మార్కులు, చర్లగౌరారం హై స్కూల్లో చదివిన బి చరిష్మా 499 మార్కులు, రేగట్టే హైస్కూల్ విద్యార్థిని బి. శిరీష 498 మార్కులు, చిన్నమాదారం హైస్కూల్లో చదివిన విద్యార్థిని సిహెచ్. అనూష 498 మార్కులు, అదేవిధంగా కనగల్ హై స్కూల్ లో చదివిన ఎన్. ప్రసన్న 489 మార్కులు, కేజీబీవీ విద్యార్థిని జీ ధరణి 463 మార్కులు సాధించి ఆయా పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. మొత్తంగా చూస్తే బాలికలే అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలలవారిగా చిన్నమాదారం హైస్కూల్లో 59 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ పాస్ కావడంతో 100 శాతం ఉత్తీర్ణత, దోరేపల్లి హైస్కూల్లో 11 మంది విద్యార్థులకు గాను అందరూ ఉత్తీర్ణులు కావడంతో 100 శాతం ఉత్తీర్ణత, ఏకశిలా ప్రైవేట్ పాఠశాలలు 13 మంది గాను అందరూ పాస్ కావడంతో 100 ఉత్తీర్ణత, జి.యడవల్లి హైస్కూల్లో 15 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ పాస్ కావడంతో 100 ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా కేజీబీవీలు 43 మందికి 41 మంది విద్యార్థులు పాస్ కాగా 95 శాతం ఉత్తీర్ణత, టిఎస్ మోడల్ స్కూల్లో 97 మందికి గాను 91 మంది పాస్ కావడంతో 94 శాతం ఉత్తీర్ణత, కనగల్ హైస్కూల్లో 44 మంది విద్యార్థులకు గాను 41 మంది పాస్ కావడంతో 93 శాతం ఉత్తీర్ణత, చర్లగౌరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 20 మందికి గాను 17 మంది పాస్ కావడంతో 85 శాతం ఉత్తీర్ణత, కురంపల్లి హైస్కూల్లో 15 మంది విద్యార్థులకు గాను మంది పాస్ కావడంతో 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. కనగల్ మండలంలో మొత్తంగా 95 శాతం ఉత్తీర్ణత నమోదయింది.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**సూర్యాపేట,ఏప్రిల్ 30,మన సాక్షి:**



నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల నమ్మకాన్ని పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అతి తక్కువ ఫీజుతో అందించాలని సూచించారు. అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్ నందు అందించే వైద్య సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం డాక్టర్ అనంతుల అనూష మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనుభజ్ఞులైన డాక్టర్లచే అత్యాధునిక వైద్య సౌకర్యాలతో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం హాస్పటల్ యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, హాస్పటల్ మేనేజ్మెంట్ డాక్టర్ అనంతుల అనూష, డాక్టర్ జీవన్, జితేందర్ రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో 98 శాతం ఉత్తీర్ణత

**వేములపల్లి,ఏప్రిల్ 30,మన సాక్షి:**



మండలంలోని ప్రభుత్వ, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో టెన్త్ లో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్థానిక ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. గత మార్చి నెలలో నిర్వహించిన పదో తరగతి ఫలితాలను బుధవారం ప్రకటించారు. మండలంలో 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు,ఒక కేజీబీవీ,మోడల్ స్కూల్,232 మంది పదోతరగతి విద్యార్థులు అప్పుడు పరీక్షలు రాయగా, 229 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన చెప్పారు. మండలంలోని ఆమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్ .ఆకాంక్ష 600 మార్కులకు గాను 546 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలువగా, వేములపల్లి కేజీవీబి పాఠశాల కు చెందిన డి .రేణుక 538 మార్కులు సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానం. సల్కునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కావ్య 528 తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆయన చెప్పారు. టెన్త్ లో ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానం సాధించిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యారాలు,ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

# ఇందిరమ్మ ఆదర్శ గృహాల లబ్ధిదారుల ఎంపిక

**చింతపల్లి,ఏప్రిల్ 30,మన సాక్షి.**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు గృహ నిర్మాణ పథకం ద్వారా పక్కా గృహా నిర్మాణం కోసం ఐదు లక్షల వరకు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. దీంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి గృహ నిర్మాణం కోసం అర్హులైన నిరుపేదలు గృహ నిర్మాణ పథకం కోసం ఆయా గ్రామ పంచాయతీలలో అప్లై చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మొదటి విడత నియోజకవర్గానికి 3,500 పక్కాగ గృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో చింతపల్లి మండలంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు మండలంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను కేటాయించింది. అందులో భాగంగా గొల్లపల్లి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ పక్క గృహ కోసం అర్జీ పెట్టుకున్న ఆ నిరుపేద కుటుంబాన్ని గుర్తించేందుకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారిని జయశ్రీ, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణతో కలిసి గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల సమైక్య నగర్ కాలనీలో అర్జీ పెట్టుకున్న అర్హులైన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అధికారులు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారుల నుండి అధికారులు పూర్తి వివరాలను సేకరించారు.

# ఘనంగా బసవేశ్వరుడి జయంతి



**సూర్యాపేట,ఏప్రిల్ 30,మన సాక్షి:**

సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించిన అభ్యుదయ వాది, సామాజిక తత్వవేత్త లింగాయత్ విభాగానికి స్థాపక సాధువుగా, గొప్ప సంఘసంస్కర్త అని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లెం శేఖర్, గౌరవాధ్యక్షులు వల్లెం ఉమామహేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రంలో శంకర్ విలాస్ సెంటర్ వద్ద 892 బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి వీరశైవ లింగాయత్ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వగురు మహాత్మ బసవేశ్వరునిగా 12 శతాబ్దంలో హిందూ కన్నడ కవిగా, తత్వవేత్తగా సమాజంలో మార్పులు తీసుకురావడానికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంకురిశెట్టి పరమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సూర సోమేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షురాలు తొగరు ఉప్పమ్మ, నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షుడు ఏడకుల కోటయ్య, జిల్లా మీడియా ఇంఛార్జీ బత్తుల మల్లికార్జున్, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు వల్లెం శంకర్ ప్రసాద్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# అక్రమ మద్యం పట్టివేత ఒకరి అరెస్ట్..!




**రామసముద్రం,ఏప్రిల్ 30మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండలం మినికి గ్రామపంచాయతీ మినికి గ్రామానికి చెందిన రెడ్డివారి ఆనంద్ కుమార్ రెడ్డి అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని విశ్వసనీయ సమాచారంతో ఎస్సై రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ పోలీస్ గంగిరెడ్డి, శ్రీనివాసులు తనిఖీ నిర్వహించి ఆనంద్ కుమార్ రెడ్డి( వయస్సు 35)అనే అతని వద్ద నుండి 43క్వార్టర్ బాటిళ్లను మద్యం విలువ 4752/స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామసముద్రం ఎస్సై రవికుమార్ తెలిపారు. ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

# వైభవంగా శ్రీ బసవేశ్వర మహారాజ్ జయంతి



**రామసముద్రం ఏప్రిల్ 30,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని ఊలపాడు గ్రామపంచాయతీ గంపనపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ జగద్గురు బసవేశ్వర స్వామి వారి 892 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ బసవేశ్వర స్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా నివాళు లర్పించారు. కుమారప్ప,సుజ్ఞాన మూర్తి, రెడ్డివీరే గౌడ్ మాట్లాడుతూ సమాజంలో కులవ్యవస్థను, వర్ణబేదాలను లింగవివక్ష తను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది, సామాజిక తత్వవేత్త సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర మహా రాజ్ అని అన్నారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ జంగమ మండల అధ్యక్షుడు కుమారప్ప, కోశాధికారి సుజ్ఞాన మూర్తి, సెక్రటరీ బసవరాజ, బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి వీరే గౌడు, నాగరాజ, కిరణ్, మరినంజేగౌడు, చంద్రశేఖర్, లోకేష్, సి రెడ్డప్ప, మేఘన, పార్వతి, జగన్నాథ, శ్రీరాములురెడ్డి,వెంకటరమణ, విజయ కుమార్ ,రామన్న, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు. గంపనపల్లె గ్రామంలో శ్రీ బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా అన్న దానం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మండల టాపర్ గా రాథోడ్ పరశురాం

**కంగ్టి, ఏప్రిల్ 30, మన సాక్షి :-**





సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న మనూర్ మండలం మైయికోడ్ తండా కు చెందిన రైతు కూలీ బిడ్డ రాథోడ్ పరశురాం టెన్త్ ఫలితాలు 600 మార్కులకు 582 సాధించి మండల టాపర్గా నిలిచాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల కృషితో మంచి ఫలితాన్ని సాధించగలిగానని పరశురాం అన్నారు. ఆయన కుటుంబీకులు ఆనందంతో ఉప్పొంగారు. తాండవాసులు అభినందించారు.

**మండల 2వ టాపర్గా ఏ. భాగ్యశ్రీ:**

కంగ్టి మండల కేంద్రంలోని లిటిల్ స్టార్ పాఠశాలలో చదువుతున్న నాగూర్ (కే) గ్రామానికి చెందిన రైతు కూలీ బిడ్డ ఏ భాగ్యశ్రీ టెన్త్ ఫలితాల్లో 600 మార్కులకు 580 మార్కులు సాధించి మండల 2వ టాపర్గా నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్ గౌడ్ తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషితో మంచి ఫలితాన్ని సాధించగలను భాగ్యశ్రీ తెలిపింది. తల్లిదండ్రులు ఆనందంతో ఉప్పొంగారు. గ్రామస్తులు అభినందించారు.

# కంగ్టి మండలంలో పదిలో 100 శాతం ఉత్తీర్ణత

## ఎంఈవో రహీమొద్దీన్

**కంగ్టి, ఏప్రిల్ 30, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల ఐదు ప్రభుత్వ, ఒక ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 352 విద్యార్థులు పరీక్షలు రాయగా 352 ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో రహీమొద్దీన్ తెలిపారు. కంగ్టి జడ్పిహెచ్ఎస్ 122 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 100శాతం ఉత్తీర్ణత సాధించారని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు యశ్వంత్ తెలిపారు. తడ్కల్ జడ్పిహెచ్ఎస్ 107 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100% ఉత్తీర్ణత సాధించారని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అంజన పేర్కొన్నారు. తడ్కల్ ఉర్దూ మీడియం జడ్పిహెచ్ఎస్ పాఠశాల నలుగురు విద్యార్థులు పరీక్ష రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయురాలు పూజ అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 32 పరీక్ష రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎస్టి రెసిడెన్షియల్ 69 పరీక్షలకు రాయగా 100 ఉత్తీర్ణత సాధించారు. లిటిల్ స్టార్ ప్రైవేట్ పాఠశాల 16 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 100 ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్ గౌడ్ అన్నారు. మండలంలో ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో 100 ఉత్తీర్ణత , ఒక ప్రైవేట్ పాఠశాలలో 100 శాతం అత్యున్నత సాధించారని మండల విద్యాధికారి రహీమొద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలి




**రామసముద్రం,ఏప్రిల్ 30,మన సాక్షి:**

మేడే ఉత్సవాన్ని రాష్ట్ర, నియోజకవర్గం వ్యాప్తంగా కార్మికులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎస్.రెడ్డి సాహెబ్ పిలుపునిచ్చారు. బుధవారం మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు జె.శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడారు. కార్మిక హక్కుల సాధన కోసం ఎర్ర జెండా పోరాటాన్ని గుర్తు చేసుకునే రోజు మే డే అన్నారు. గురువారం మదనపల్లె పట్టణం కొమటివానిచెరువు పక్కన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద జరగబోయే ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అనుబంధంగా పని చేసే కార్మికులు ప్రతి గ్రామ నుండి హాజరై జెండాలను ఎగురవేసి పండగ వాతావరణాన్ని సృష్టించాలని, కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మే డే కార్యక్రమానికి స్దానిక ఎమ్మెల్యే, లేబర్ ఆఫీసర్, సబ్ కలెక్టర్, తహాశీల్దారు ఇతర ఉన్నతాధికారులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి ప్రారంభమయ్యే మే డే ఉత్సావాలకు ప్రతిఒక్కరూ హజరు కావాలని పిలుపునిచ్చారు.

# పది ఫలితాలలో ఉత్తమ ప్రతిభ

**దేవరకొండ,ఏప్రిల్ 30,మన సాక్షి :**





పదవ తరగతి పరీక్ష ఫలితాలల్లో దేవరకొండ ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులు నల్లగొండ జిల్లా లోనే అందరు ఉర్దూ మీడియం పాఠశాల వైపే చూసే విధంగా తమ మార్కులతో సత్తా చాటారు. అయిమాన్ నాజ్... 533 మార్కులతో పాఠశాలలో మొదటి ర్యాంక్..హుదా ఫైజా.. 514 మార్కులతో పాఠశాలలో రెండవ ర్యాంక్ .విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం..నల్లగొండ జిల్లాలోనే దేవరకొండ ఉర్దూ మీడియం పాఠశాల అంటే అధికారులు ఎవ్వరు కూడా పట్టించుకునేవారు కాదు అన్నారు. పాఠశాలలో అరకొర సౌకర్యాలతో చదువులు చదివి పాఠశాలకు మంచి పేరు తెచ్చి అందరూ ఉర్దూ మీడియం పాఠశాల పై చూసే విధంగా ఈ యొక్క ఫలితాలలో కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చాము అన్నారు. ఉర్దూ మీడియం పాఠశాలలో అరకొర సౌకర్యాలతో జిల్లాలో నే పురాతన బిల్డింగ్, స్కూల్ లో కూర్చునిక బెంచ్ లు కూడా లేని పరిస్థితి ఉండేది అన్నారు. పాఠశాల ఆవరణలో చిన్న చినుకులు కురిసిన మొత్తం నీరు చేరి ఇబ్బందిగా ఉండేది అన్నారు. పాఠశాల కష్టాలను చూసి పదో తరగతిలో తొమ్మిది మంది విద్యార్థులు ఒక్కరు కూడా ఫెయిల్ కాక అందరూ కష్టపడి చదివి పాస్ అయి మంచి మార్కులు తెచ్చుకున్నాము అన్నారు.

**ఇంటర్ ఉర్దూ మీడియం పాఠశాల ఏర్పాటు చేయాలి:**

ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉర్దూ మీడియం పాఠశాలలోనే చదువు పూర్తి చేసుకుంటున్నారు. ఉర్దూ మీడియం ఇంటర్ కళాశాల లేక దేవరకొండలో తెలుగు, ఇంగ్లీష్ ఇంటర్ కాలేజీలల్లో చదవాలంటే ఉర్దూ మీడియం పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు కష్టంగా మారింది. ఉర్దూ మీడియం కళాశాల లేకపోవడం వలన విద్యార్థులకు ప్రశ్నార్థకంగా మారింది. కొంతమంది విద్యార్థులు ఇంటర్ ఉర్దూ కళాశాల లేక సగం మధ్యలో నే చదువులు ఆపేశారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి దేవరకొండలో ఉర్దూ మీడియం ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థులు తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో ఎస్పిఆర్ విద్యార్థుల ప్రభంజనం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 30, మన సాక్షి :**



తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన ఎస్పిఆర్ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన కృత్తిక రెడ్డి 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించారు. అదేవిధంగా నస్రీన్ 577 మార్కులు, వి రెడ్డి ప్రణవి 576 మార్కులు, ప్రియదర్శిని 575 మార్కులు, గురు పద్మశ్రీ 575 మార్కులు, ఎస్.కె నదీన్ 573 మార్కులు, బి శరణ్య 571 మార్కులు, సిహెచ్ కరుణ 570 మార్కులు సాధించారు. అదేవిధంగా 20 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించగా 66 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. ఎస్ పి ఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 108 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా అద్భుతమైన ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ యామిని వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాసరెడ్డి, నాదెండ్ల అయ్యన్న, నీలిమారెడ్డి, ఎస్ పి ఆర్ సెమి రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ కొనుగంటి శ్రీనివాస్ రెడ్డి, రోహిత్ కుమార్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# పేదింటి చదువుల ఆణిముత్యం

## పది ఫలితాలలో మండల టాపర్ గా ఆకాంక్ష

## క్రమశిక్షణకు మారుపేరుగా ఆమనగల్ పాఠశాల

**వేములపల్లి,ఏప్రిల్ 30, మన సాక్షి:**



లక్ష్యంతో చదివితే విజయం తథ్యమని వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నర్సింగోజు ఆకాంక్ష నిరూపించింది. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 546 సాధించి మండల టాపర్ గా నిలిచింది. దీంతో విద్యార్థి ఆకాంక్షకు సోషల్ మీడియా ద్వారా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు మంచి సాధనను అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగీశ్వర్, ఉపాధ్యాయుల బృందానికి, పీఈటీ అనంతుల పుల్లయ్యకు తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నర్సింగోజు కవిత – ఆచారి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించిన ఉపాధ్యాయుల బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ప్రవేట్ పాఠశాలలో డబ్బు నిలువు దోపిడీ తప్ప విద్య లభించదని పేర్కొన్నారు. ఆమనగల్ పాఠశాల క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అన్నారు.

# ఎస్వీ మోడల్ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఫలితాలు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 30 మన సాక్షి :**

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ చెందిన ఎస్ వి మోడల్ హై స్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల టాపర్ గోరంట్ల శ్రావణి( 567/600) సాధించారు. 26 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 26 మంది ఉత్తీర్ణత సాధించారు. 13 మంది విద్యార్థులు 500 పైగా సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ విద్యార్థులను అభినందించి స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విశాలాక్ష్మి, ఇంచార్జ్ నాగలక్ష్మి, రత్నమాల, జాకబ్, జాఫర్, శ్రవణ్ లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు మధ్యమంలో ధనావత్ శ్రీరామ్ కు ప్రథమ స్థానం

**మిర్యాలగూడ,ఏప్రిల్ 30, మన సాక్షి:**



మిర్యాలగూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తివీరప్పగూడెం విద్యార్థి ధనావత్ శ్రీరామ్ తెలుగు మాధ్యమంలో 525 మార్కులతో మిర్యాలగూడ మండల స్థాయిలో మొదటి స్థానం ధనావత్ సాత్విక్ 503 మార్కులతో మండల స్థాయి ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పెద్దిరెడ్డి శిరీష,సీనియర్ ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం శ్రమ విద్యార్థుల కృషి ఫలితంగా మండల స్థాయిలో మొదటి స్థానం సాధించడం జరిగిందని భవిష్యత్తులో కూడా విద్యార్థులు మంచి స్థానాలు సాధించడానికి ఉపాధ్యాయ వర్గం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి,మాధవి,శ్రీనివాస్ రెడ్డి, జలరామ్, చంద్రకళ సీతారాములు రవి తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన అందోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**అందోల్, ఏప్రిల్ 30, మన సాక్షి :**



తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. సంగారెడ్డి జిల్లా అందోల్‌కి చెందిన ముగ్గురు విద్యార్థులు మండలంలో అత్యధిక మార్కులు తెచ్చుకున్నారు. అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాలలో సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థుల్లో మునాజ్జా బేగం 583 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, ఎన్. అఖిల 560 మార్కులతో ద్వితీయ, పి. సాయిచరణ్ 557 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. దేవిదాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల అంకితభావం, ఉపాధ్యాయుల, నిరంతర కృషి ఫలితంగానే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం పాఠశాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. అందోల్ జెడ్పీబీహెచ్ఎస్ నుంచి మొత్తం 75 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించడం విశేషం. అంతేకాకుండా ఒక విద్యార్థిని అత్యధికంగా %ూ%1 గ్రేడ్ సాధించారు. ఈ విజయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ జాన్స్ సంచలనం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 30, మన సాక్షి :**

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సెయింట్ జాన్స్ పాఠశాల విద్యార్థులు సంచలన ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన జి వెన్నెల 600 మార్కులకు గాను 573 మార్కులు, ఎం శివప్రసాద్ 564 మార్కులు, పి శివకుమార్ 550, మార్కులు డి మాధవి 548, మార్కులు కే దీపిక 547 మార్కులు, కే నవ్య 546 మార్కులు, కే.వైష్ణవి 545 మార్కులు, టి. హర్షిని 545 మార్కులు, కే. శ్రీవిద్య 541 మార్కులు సాధించారు. అదేవిధంగా 500 మార్కులకు పైగా 38 మంది విద్యార్థులు సాధించారు. పాఠశాల కు చెందిన 66 మంది పరీక్షకు హాజరు కాగా నూరు శాతం ఫలితాలు సాధించారు. కాగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి, కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష విద్యార్థులకు స్వీట్స్ తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూరు శాతం ఫలితాలతో తమ పాఠశాల విద్యార్థులు ఎల్లప్పుడు ముందంజలో ఉంటారని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను, క్రమశిక్షణ ను ఎల్లప్పుడూ అందించడమే తమ పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున్, శ్రీనివాస్, విజయ్ శంకర్, లోకేష్, నాగరాజు, పరమేశ్వరి, నాగలక్ష్మి, పద్మ, నిర్మల, సుమన్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

# ఎండల్లో ఉపాధి కార్మికులు అవస్థ

## కూలీలకు కనీస సౌకర్యాలు సున్నా

## కూలీ గిట్టకున్నా తప్పని పని

**విజయవాడ,ఏప్రిల్30:** ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. వడగాలులు ఉధృతంగా వీస్తున్నాయి. వేసవి తీవ్రత, వడగాల్పులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఇళ్లకే పరిమితమైన ప్రజలు ఇప్పుడు ఎండలతో ఇంటినుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో ఉపాధి హామీ కార్మికులు ఎండలోనే పనులు చేస్తూ శ్రమను స్వేదంగా చిందిస్తున్నారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వీలుగా ఈ ఏడాది వారికి కనీస పనిదినాలను కల్పించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ప్రత్యేక వసతులేమీ కల్పించడం లేదు. కూలీల రక్షణ చర్యలు తగిన రీతిలో లేవు. ప్రధానంగా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎవరైనా ప్రమాదానికి గురైనా, వేసవి తీవ్రతకు పడిపోయినా ప్రథమ చికిత్స చేసేందుకు తగిన జాగ్రత్తల్లేవు. పంట కాల్వల పనులు ఎక్కువగా చేయిస్తున్నారు. మళ్లీ ఎండలో వెళ్లి ఎండలో పనులకు రావడం కష్టంగా ఉందని కూడా కూలీలు వాపోతున్నారు. అధికారులు ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేయడం కష్టంగా ఉంది. పలుగులతో కాల్వలను తవ్వేందుకు ప్రయత్నించగా చాలా మంది మహిళా కూలీలు చేతులు బొబ్బలు ఎక్కుతున్నాయి. ఎండ తీవ్రతకు పలుగులు కూడా కాలిపోతున్నాయని మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వీటిని పట్టుకుని తవ్వకాలు నిర్వహించలేకపోతున్నామని మహిళా కూలీలు వాపోతున్నారు. మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ అంతంత మాత్రంగానే ఉంది. తాగునీటిని కార్మికులు వారి ఇళ్ల నుంచే తీసుకువెళ్తున్నారు. వేతనాలు ప్రతి రెండు వారాలకు ఒకసారి చెల్లించాల్సి ఉండగా ఆరేడు వారాలకు కూడా కొన్ని ప్రాంతాల్లో వేతనాలు రావడం లేదని కార్మికులు చెబుతున్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో విశ్రాంతి కోసం టెంట్లు వేయాలన్న నిబంధనలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వడదెబ్బ తగిలి ఉపాధి కూలి మృతి చెందినా కనీస సౌకర్యాల కల్పనలో జిల్లా యంత్రాంగం పట్టించు కోవడం లేదు. ఉపాధి కూలీల రక్షణ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# వ్యసనం అనర్థ హేతువు

**తిరుమల,ఏప్రిల్30:** సోమరిని ఎవ్వరూ ఏమీ చేయలేరు. కష్టపడే తత్వం లేని వారిని దేవుడు కూడా ఆదుకోలేడు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే– వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు.

# సింగరేణి కార్మికుల శ్రమదోపిడీ

## కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుకు డిమాండ్

**కొత్తగూడెం,ఏప్రిల్30:** మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి. కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహిస్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ప్రపంచ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయ వనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్థాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ధి కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పోరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్ధతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది. కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికలు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్ధతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్లు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ధి అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్దమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పోరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మికోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.

# నెల రోజుల్లోపే స్కైవాక్ అందుబాటులోకి..

హైదరాబాద్: మెహిదీపట్నం జంక్షన్ వద్ద పాదచారుల కష్టాలు తీర్చేందుకు హెచ్ఎండీఏ నిర్మిస్తున్న స్కైవాక్ జూన్ నాటికి పూర్తి కానుంది. రక్షణ శాఖ అనుమతి ఆలస్యం కావడంతో పనులు ఆలస్యమైనప్పటికీ.. ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి. 3,380 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.32.97 కోట్లతో నిర్మిస్తున్న ఈ స్కైవాక్‌లో 5 ప్రవేశ/నిష్క్రమణ మార్గాలు, 2 టన్నెల్ మార్గాలు ఉంటాయి. రైతుబజార్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు పాదచారులకు సురక్షితమైన మార్గం లభిస్తుంది. వాణిజ్య ప్రాంతంలో షాపులు ఏర్పాటు చేసి ఆదాయం పొందనున్నారు.

హైదరాబాద్ నగరంలోని మెహిదీపట్నం జంక్షన్ వద్ద నిత్యం ఎదురయ్యే పాదచారుల కష్టాలకు త్వరలోనే తెరపడనుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఇక్కడ నిర్మిస్తున్న అత్యాధునిక స్కైవాక్ పనులు వచ్చే జూన్ నాటికి పూర్తి చేసేందుకు శరవేగంగా కృషి చేస్తోంది. ఇప్పటికే స్కైవాక్‌లోని రెండు వైపులా నడిచేందుకు వీలైన మార్గాల నిర్మాణం దాదాపుగా పూర్తయింది. అంతేకాకుండా.. మెహిదీపట్నం బస్టాండ్ సమీపంలో నిర్మిస్తున్న వాణిజ్య సముదాయం పనులు కూడా వేగంగా సాగుతున్నాయి.

వాస్తవానికి ఈ స్కైవాక్ నిర్మాణం ముందుగానే పూర్తి కావాల్సి ఉండగా.. రక్షణ శాఖ కోరిన కొన్ని ప్రత్యేకమైన డాక్యుమెంట్లను సమర్పించడంలో జరిగిన ఆలస్యం.. ఇతర సాంకేతిక కారణాల వల్ల



కొంత జాప్యం జరిగింది. అయితే.. తాజాగా సంబంధిత రక్షణ శాఖ నుంచి అనుమతి లభించడంతో పనుల్లో వేగం పెంచారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని హెచ్ఎండీఏ అధికారులు పట్టుదలగా ఉన్నారు.

ఈ స్కైవాక్‌ను మొత్తం 3,380 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రత్యేకంగా డిజైన్ చేశారు. దీని నిర్మాణానికి దాదాపు రూ.32.97 కోట్లు ఖర్చు చేస్తున్నారు. మెహిదీపట్నం బస్‌బే ప్రాంతం నుంచి రైతుబజార్ వరకు.. ఇతర ముఖ్యమైన మార్గాల నుంచి పాదచారులు సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా దీనిని నిర్మిస్తున్నారు. ప్రజల సౌకర్యం కోసం మొత్తం 5 వేర్వేరు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. స్కైవాక్‌కు ఇరువైపులా రెండు ప్రత్యేకమైన టన్నెల్ మార్గాలు కూడా అందుబాటులోకి రానున్నాయి.

> మొత్తం 3,380 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రత్యేకంగా డిజైన్ చేశారు. దీని నిర్మాణానికి దాదాపు రూ.32.97 కోట్లు ఖర్చు చేస్తున్నారు. మెహిదీపట్నం బస్‌బే ప్రాంతం నుంచి రైతుబజార్ వరకు.. ఇతర ముఖ్య మైన మార్గాల నుంచి పాదచారులు సుల భంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా దీనిని నిర్మిస్తున్నారు. ప్రజల సౌకర్యం కోసం మొత్తం 5 వేర్వేరు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయనున్నారు.

ముంబయి జాతీయ రహదారిపై ఉన్న అత్యంత రద్దీ ప్రాంతమైన రైతుబజార్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యలను తగ్గించడమే ఈ స్కైవాక్ ప్రధాన లక్ష్యం. దాదాపు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వాణిజ్య ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నారు. దీనివల్ల నిత్యం వేలాది మంది వాహనాలతో రద్దీగా ఉండే మెహిదీపట్నం జంక్షన్‌ను పాదచారులు ఎటువంటి ప్రమాదం లేకుండా దాటేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మెహిదీపట్నం బస్టాప్‌తో పాటు రైతుబజార్ ప్రాంతంలో రోజూ వేలాది మంది ప్రజలు రోడ్డు దాటుతుంటారు. ఈ సమయంలో వాహనాలు వేగంగా వెళ్లడం వల్ల తరచూ పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికే హెచ్ఎండీఏ ఇక్కడ స్కైవాక్ నిర్మాణాన్ని చేపట్టింది.

ఇంట్లో గొడవ పడి డ్రైవింగ్ చేయొద్దు.. ఈ స్కైవాక్‌లో ఆధునిక సౌకర్యాలైన ఎలివేటర్లు, రెండు ఇంటర్మీడియట్ టన్నెల్ వాక్‌లు, రైతుబజార్, డిఫెన్స్ కాంపౌండ్ వాల్, బస్‌బే ఏరియా, ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ మరియు రేమాండ్ షోరూమ్ ప్రాంతా ల్లో ప్రవేశ, ఎగ్జిట్ మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా.. వాణిజ్య ప్రాంతంలో కాఫీ షాపులు, వివిధ రకాల లాంజ్‌లను ఏర్పాటు చేసి వాటిని అద్దెకు ఇవ్వడం ద్వారా హెచ్ఎండీఏ ఆదాయం పొందేలా కూడా దీనిని డిజైన్ చేశారు. ప్రస్తుతం టన్నెల్ మార్గాల పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే లిఫ్ట్‌లను కూడా ఏర్పాటు చేయనున్నారు.



## రేపటి నుంచి హాస్టల్స్ మూసివేత..

హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయం మే 1 నుండి మే 31 వరకు వేసవి సెలవులు ప్రకటించి.. క్యాంపస్‌లోని హాస్టళ్లు , మెస్‌లను మూసివేసింది. రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు.. నీరు, విద్యుత్ కొరత కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. జూన్ 1న తిరిగి తెరుస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ విద్యార్థులకు కొంత ఆర్థిక భారం కలిగించే అవకాశం ఉంది. ఈ చర్య విద్యార్థుల్లో చర్చనీయాంశంగా మారింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు ముఖ్యమైన ప్రకటన వెలువడింది. విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని హాస్టళ్లు , మెస్‌లను రేపటి నుండి అంటే మే 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు పూర్తిగా మూసివేయనున్నట్లు చీఫ్ వార్డెన్ తాజాగా ఒక సర్క్యులర్ ద్వారా తెలియజేశారు. ఈ నిర్ణయానికి ప్రధాన కారణం రాష్ట్రంలో పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతలు, తాగునీరు, విద్యుత్ కొరత తీవ్రంగా ఉండటమేనని సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఈ క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులందరూ సహకరించాలని విశ్వవిద్యాలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఈ ఉత్తర్వులు మే 31వ తేదీ వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. అనంతరం, జూన్ 1వ తేదీన తిరిగి హాస్టళ్లు , మెస్‌లను తెరుస్తామని అధికారులు తెలిపారు. అయితే.. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో వేసవి సెలవులు ప్రకటించడం.. హాస్టళ్లు, మెస్‌లను ఒక నెల రోజుల పాటు మూసివేయడం ప్రస్తుతం విద్యార్థుల్లో, విద్యా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విశ్వవిద్యాలయాలు విద్యా సంవత్సరం ముగిసిన తర్వాతే వేసవి సెలవులు ప్రకటిస్తాయి. మధ్యలో ఇలా సెలవులు ఇవ్వడం.. హాస్టళ్లను మూసివేయడం చాలా అరుదుగా జరుగుతుంది.

ఈ నిర్ణయంపై విద్యార్థులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు విద్యార్థులు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా విశ్వవిద్యాలయం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తున్నారు. మరికొందరు మాత్రం తమ చదువుకు అంతరాయం కలుగుతుందని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పరిశోధన చేసే విద్యార్థులు.. పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఈ సెలవులు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. విశ్వవిద్యాలయం ఈ సమయంలో విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు లేదా ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తుందా అనేది వేచి చూడాలి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్రంలోని పురాతన.. ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయాలలో ఒకటి. ఇక్కడ రాష్ట్రం నలుమూలల నుండి విద్యార్థులు వచ్చి చదువుకుంటారు. విశ్వవిద్యాలయంలో ఎక్కువ సంఖ్యలో హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో వేలాది మంది విద్యార్థులు ఆశ్రయం పొందుతున్నారు. హాస్టళ్లు మూసివేయడం వల్ల ఈ విద్యార్థులందరూ నెల రోజుల పాటు తమ స్వస్థలాలకు వెళ్లాల్సి ఉంటుంది. తిరిగి జూన్ 1న విశ్వవిద్యాలయం తెరిచిన తర్వాత వారు మళ్లీ రావాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ విద్యార్థులకు కొంత ఆర్థిక భారం కలిగించే అవకాశం ఉంది.

## అజారుద్దీన్‌కు హైకోర్టులో రిలీఫ్..

హైదరాబాద్: ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నార్త్ స్టాండ్ పేరు తొలగించవద్దని హైకోర్టు కీలక ఆదేశాలిచ్చింది. హెచ్‌సీఏ అంబుడ్స్‌మన్ ఛైర్మన్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ స్టే ఇచ్చింది. రెండు దశాబ్ధాల పాటు టీమిండియాకు సేవలందించానని, పదేళ్లు కెప్టెన్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించానని అజారుద్దీన్ తన వాదనను వినిపిస్తున్నారు. పేరు తొలగింపు అనేది మాజీ క్రికెటర్ ప్రతిష్టకు భంగంకలిగించడమే కాకుండా జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులను ఉల్లంఘించేలా ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది



వాదించారు.

ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నార్త్ స్టాండ్‌కు మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరు తొలగిం చాలనే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంబుడ్స్‌మన్ నిర్ణయంపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హెచ్‌సీఏను ఆదేశించింది. ఈ ఆదేశాలతో అజారుద్దీన్‌కు ఊరట లభించింది. అజారుద్దీన్ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నిధుల దుర్వినియోగ జరిగిందన్న ఆరోపణలపై ఈడీ విచారిస్తున్న నేపథ్యంలో పేరు తొలగింపు అంశం తెరపైకి వచ్చింది. దీంతో అజారుద్దీన్ హైకోర్టును ఆశ్రయించడంతో తాజా నిర్ణయం వెల్లడించింది.

2019 సెప్టెంబర్‌లో హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజారుద్దీన్ ఎన్నికయ్యారు. ఆ సమయంలో సంఘ సభ్యుల మధ్య నెలకొన్న తీవ్ర విభేదాల కారణంగా ఆయన కొంతకాలానికే అజారుద్దీన అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించబడ్డారు. ఆ తర్వాత 2021లో తిరిగి ఆయన బాధ్యతలు స్వీకరించేందుకు అనుమతి లభించింది. కానీ, ఆయన పాలన ఎప్పుడూ వివాదాస్పదంగానే కొనసాగింది. అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అజారుద్దీన్.. స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు స్వయంగా తన పేరును పెట్టుకున్నారని లార్డ్స్ క్రికెట్ క్లబ్ హెచ్‌సీఏ అంబుడ్స్‌మన్‌ను ఆశ్రయించింది. పిటిషన్ విచారించిన అంబుడ్స్‌మన్ ఈశ్వరయ్య.. స్టాండ్‌కు తనంతట తాను తన పేరు పెట్టుకోవడం విరుద్ధ ప్రయోజనాలు దారితీస్తుందని అభిప్రాయపడ్డారు. వెంటనే అజారుద్దీన్ పేరు తొలగించాలని ఆదేశించారు. అంతేకాకుండా టికెట్ల జారీలో కూడా ఎక్కడా ఆ పేరు ప్రస్తావించకూడదని స్పష్టంగా పేర్కొన్నారు.

పేరును తొలగించాలన్న అంబుడ్స్‌మన్ తీర్పును సవాల్ చేస్తూ అజారుద్దీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రెండు దశాబ్దాలుగా భారత క్రికెట్ జట్టు తరఫున ఆడాడని, పదేళ్లు కెప్టెన్‌గా సేవలు అందించానని, వెంటనే అంబుడ్స్‌మన్ ఆదేశాలపై స్టే ఇవ్వాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. అంతే కాకుడా.. పేరు తొలగింపు అంశం మాజీ క్రికెటర్ ప్రతిష్టకు సంబంధించిందని పిటిషనర్ తరపు న్యాయవాది కె. రమాకాంత్ రెడ్డి వాధించారు. జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులను దెబ్బతీస్తుందని న్యాయస్థానానికి నివేదించారు. అజారుద్దీన్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం స్టే ఇచ్చింది.

అజారుద్దీన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో నిధుల దుర్వినియోగం జరిగిందనే ఆరోపణలపై గత ఏడాది అక్టోబర్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను విచారించింది. ఉప్పల్ స్టేడియంకు సంబంధించిన జనరేటర్లు, అగ్నిమాపక వ్యవస్థలు మరియు ఇతర సామగ్రి కొనుగోళ్లలో దాదాపు 20 కోట్ల రూపాయల మేర అవకతవకలు జరిగాయనేది ప్రధాన ఆరోపణ. ఒకవైపు ప్రతిష్ఠాత్మకమైన లార్డ్స్ క్రికెట్ క్లబ్ పిటిషన్ వేయడం, మరోవైపు ఆర్థిక అవకతవకల ఆరోపణలు ఉండటంతో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. హైకోర్టు తీర్పుతో అజారుద్దీన్‌కు ఊరట లభించింది.

## ఇల్లు అద్దెకు ఇస్తున్నారా..? నమ్మితే అంతే..!

హైదరాబాద్: మీరు ఆన్‌లైన్‌లో మీ ఇంటిని అద్దెకు ఇవ్వడానికి ప్రకటన పెట్టినట్లయితే తస్మాత్ జాగ్రత్త. మిమ్మల్ని ఆర్మీ అధికారిగా లేదా ప్రభుత్వ అధికారిగా పరిచయం చేసుకుని సైబర్ కేటుగాళ్లు మోసం చేసే ఛాన్స్ ఉంది. అద్దె అడ్వాన్స్ పంపుతామని చెప్పి.. తమ చెల్లింపులు రివర్స్ మోడ్‌లో ఉంటాయని నమ్మబలికే ప్రయత్నం చేయవచ్చు. వారి మాయమాటలు నమ్మితే.. నిండా మునిగే ఛాన్స్ ఉంది. కాబట్టి ఈ కొత్త తరహా మోసాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

ఈ రోజుల్లో రకరకాల సైబర్ మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. ఈజీ మనీకి అలవాటుపడి చాలా తెలివిగా ప్లాన్ చేసిన మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా.. రివర్స్ మోడ్ పేమెంట్ అంటూ అమాయకులకు వల విసురుతున్నారు. ఇల్లు అద్దెకు ఇచ్చేవారిని టార్గెట్ చేస్తూ నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. సికింద్రాబాద్‌లో ఇల్లు అద్దెకు ఇవ్వబోయిన ఒక మహిళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయింది. ఆర్మీ అధికారిగా పరిచయం చేసుకున్న ఒక



వ్యక్తి.. అద్దె చెల్లింపులు రివర్స్ మోడ్‌లో ఉంటాయని నమ్మించి ఆమె నుంచి రూ.1.31 లక్షలు కాజేశాడు. ఆన్‌లైన్‌లో ఫ్లాట్ అద్దెకు ఉందని ప్రకటన చూసిన సైబర్ కేటుగాడు.. బాధితురాలికి ఫోన్ చేసి తాను ఆర్మీలో పనిచేస్తున్నానని చెప్పాడు. అడ్వాన్స్ పంపుతానని నమ్మించి, ఆర్మీ చెల్లింపులు రివర్స్ మోడ్‌లో జరుగుతాయని మాయమాటలు చెప్పాడు. అది నమ్మిన మహిళ డబ్బులు పంపగా.. ఆ తర్వాత సదరు కేటుగాడు ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సైబర్ మోసాలపై ప్రజలకు ఎంత అవగాహన కల్పిస్తున్నా.. నేరగాళ్లు మాత్రం కొత్త పద్ధతులతో అమాయకులను టార్గెట్ చేస్తూనే ఉన్నారు. రివర్స్ పేమెంట్ మోడ్ పేరుతో జరుగుతున్న ఈ తరహా మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

ఈ తరహా మోసాలు హైదరాబాద్ నగరంలో చాలానే జరుగుతున్నాయి. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తిని ముంబై పోలీసులుగా చెప్పుకున్న సైబర్ నేరగాళ్లు ఒక కేసులో ఇరికించామని బెదిరించి, వెరిఫికేషన్ పేరుతో రూ. 3.5 లక్షలు కాజేశారు. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు దేశవ్యాప్తంగా 13 ఇలాంటి మోసాల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. మరో కేసులో ఒక వ్యాపారవేత్తను సైబర్ నేరగాళ్లు అధిక లాభాల పేరుతో మోసం చేశారు. రూ. 9.5 లక్షలు వారి బ్యాంకు ఖాతాకు బదిలీ చేసుకున్న తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేశారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించి నిందితులను ఢిల్లీలో అరెస్ట్ చేసి బాధితుడికి డబ్బును తిరిగి ఇప్పించారు.

## మాజీ అధికారికి సర్కార్ కీలక పోస్ట్..

ఏపీకి చెందిన మాజీ ఐఏఎస్ అధికారి కే.ఎస్. శ్రీనివాస్ రాజును తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ రాజు గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

ఏపీ కేడర్‌కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారికి రేవంత్ సర్కార్ కీలక పోస్ట్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీగా ఏపీకి చెందిన మాజీ ఐఏఎస్ అధికారి కే.ఎస్ శ్రీనివాస్ రాజును నియమించింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ రాజు తిరుమల తిరుపతి దేవస్థానంలో సుదీర్ఘకాలం పని చేశారు. ఆయన టీటీడీ జేఈవో కీలక బాధ్యత నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటేషన్‌పై రహదారులు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శిగానూ పని చేశారు. తాజాగా.. సీఎం రేవంత్ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులయ్యారు. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు.



> శ్రీనివాస్ రాజు తిరుమల తిరుపతి దేవస్థానం లో సుదీర్ఘకాలం పని చేశారు. ఆయన టీటీడీ జేఈవో కీలక బాధ్యత నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటేషన్‌పై రహదా రులు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శిగానూ పని చేశారు. తాజాగా.. సీఎం రేవంత్ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులయ్యారు.

తెలంగాణ రాష్ట్ర తొలి మహిళా ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేడు పదవీ విరమణ చేయనున్నారు. ఆమె సేవలను కొనసాగించాలని భావించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆమెకు కొత్త బాధ్యతలు అప్పగించింది. శాంతి కుమారిని వైస్ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి అయిన శాంతి కుమారి తన కెరీర్‌లో కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ వంటి అనేక కీలక పదవులు నిర్వహించారు.

కొవిడ్ సమయంలో ఆమె వైద్యారోగ్య శాఖలో చేసిన కృషి ప్రశంసనీయం. సీఎస్‌గా నియమితులయ్యే ముందు ఆమె అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆమెను 2023లో సీఎస్‌గా నిర్వహించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీఎం రేవంత్ ఆమెను సీఎస్‌గా కొనసాగించారు. తాజాగా ఆమె అనుభవాన్ని ద్వారా వినియోగించుకోనున్నారు. శాంతి కుమారి స్థానంలో సీనియర్ ఐఏఎస్ రామకృష్ణారావు నూతన సీఎస్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

## వేసవి సెలవులు.. రేపటి నుంచి ఇంటి వద్దకే గుడ్లు..

తెలంగాణ: మే 1 నుండి జూన్ 1 వరకు అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు ఇంటి వద్దకే పోషకాహారం సరఫరా చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అంగన్‌వాడీ టీచర్లను ఇతర విధుల్లో వినియోగించడం ద్వారా మానవ వనరులను సమర్థవం తంగా ఉపయోగించుకోవచ్చు. ఈ చర్యలు ప్రభుత్వ చిత్తశుద్ధిని.. ప్రజల సంక్షేమం పట్ల దాని నిబద్ధతను చాటుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు రేపటి నుండి.. అంటే మే 1వ తేదీ నుండి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో తీవ్రంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు మే 1వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు సెలవులు వర్తిస్తాయి. ఈ వేసవి విరామ సమయంలో.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందే గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పోషకాహారాన్ని వారి ఇళ్ల వద్దకే సరఫరా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



ఈ ప్రత్యేక ఏర్పాట్ల ప్రకారం.. అంగన్‌వాడీ పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు టేక్ హోం రేషన్ విధానం ద్వారా గుడ్లు .. ఇతర పోషక విలువలు కలిగిన సరుకులను అందిస్తారు. తద్వారా వేసవి సెలవుల్లో కూడా వారికి సరైన పోషకాహారం అందుతుంది. అయితే.. అంగన్‌వాడీ టీచర్లకు ఈ సెలవుల సమయంలో ఇతర ప్రభుత్వ విధులు నిర్వర్తించే బాధ్యతలను అప్పగించనున్నారు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటి సర్వే నిర్వహించడం, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య సమాచారం తెలుసుకోవడం.. అంగన్‌వాడీ కేంద్రాల్లో కొత్తగా చేరే పిల్లలను గుర్తించడం వంటి పనులను చేయవలసి ఉంటుంది. ఈ చర్యల ద్వారా.. వేసవి సెలవుల సమయంలో కూడా అంగన్‌వాడీ సిబ్బంది ప్రభుత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అంగన్‌వాడీ కేంద్రాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద మరియు బలహీన వర్గాల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు కీలకమైన పోషకాహార మద్దతును అందిస్తాయి. ఈ కేంద్రాలు పిల్లల ప్రాథమిక విద్య , ఆరోగ్య సంరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వేసవి సెలవుల కారణంగా కేంద్రాలు మూతపడినప్పటికీ.. ప్రభుత్వం లబ్ధిదారులకు పోషకాహారాన్ని నిరంతరంగా అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయం. అలాగే.. అంగన్‌వాడీ టీచర్లను ఇతర విధుల్లో వినియోగించడం ద్వారా మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు. ఈ చర్యలు ప్రభుత్వ చిత్తశుద్ధిని.. ప్రజల సంక్షేమం పట్ల దాని నిబద్ధతను చాటుతున్నాయి.

### సూర్యాపేట-సిరిసిల్ల నేషనల్ హైవే..
## రైతులకు నో టెన్షన్



సూర్యాపేట: నేషనల్ హైవే అలైన్‌మెంట్ మార్పు చేయాలనే రైతుల డిమాండ్‌కు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సానుకూలంగా స్పందించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, రైతుల బృందంతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర అధికారులను కలిశారు. రాజీవ్ రహదారి, సిద్దిపేట ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేసే కొత్త అలైన్‌మెంట్‌ను పరిశీలించాలని ప్రతిపాదించగా, అధికారులు పాత భూసర్వే నిలిపివేసి కొత్త మార్గంపై పరిశీలనకు అంగీకరించారు. దీంతో భూములు కోల్పోతున్న రైతులకు ఊరట లభించింది.

సూర్యాపేట నుండి సిద్దిపేట మీదుగా సిరిసిల్లకు వెళ్లే 365బీ జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్చడానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సూత్రప్రాయంగా అంగీకరించారు. రైతుల భూములను కాపాడేందుకు కొత్త మార్గాన్ని పరిశీలించడానికి వారు సానుకూలంగా స్పందించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు రైతుల ప్రతినిధి బృందంతో కలిసి ఢిల్లీ వెళ్లి జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి ఉమా శంకర్‌ను కలిశారు. రైతులు నష్టపోకుండా రాజీవ్ రహదారి, సిద్దిపేట ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను పరిశీలించిన అధికారులు పాత మార్గానికి సంబంధించిన భూసర్వేను నిలిపివేసి, కొత్త మార్గాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ మార్పుతో రైతులు తమ భూములు కోల్పోకుండా ఊరట చెందనున్నారు.

కాగా, సూర్యాపేట నుండి సిద్దిపేట మీదుగా సిరిసిల్ల నిర్మించే 365బీ జాతీయ రహదారి మొత్తం పొడవు సుమారు 184 కిలోమీటర్లు. సూర్యాపేట, అరవపల్లి, ఫణిగిరి, తిరుమల గిరి, జనగాం, దుద్దెడ, సిద్దిపేట, సిరిసిల్ల మీదుగా దీనిని నిర్మించనున్నారు. జనగాం నుండి దుద్దెడ వరకు: ఈ 45.57 కిమీ విస్తరణ పనులకు కేంద్ర ప్రభుత్వం రూ.438 కోట్లు మంజూరు చేసింది. దుద్దెడ నుండి సిరిసిల్ల వరకు 54 కిమీ పొడవును రెండు ప్యాకేజీలుగా విభజించారు. ప్యాకేజీ 1 కింద దుద్దెడ నుండి మల్యాల వరకు (27 కిమీ), ప్యాకేజీ 2 కింద మల్యాల నుంచి సిరిసిల్ల వరకు (27 కిమీ) నిర్మించనున్నారు. ఈ విస్తరణ పనులకు రూ.1100 కోట్ల వ్యయం అంచనా వేయబడింది. సూర్యాపేట వద్ద 65, అరవపల్లి, వంగమర్తి సమీపంలో 365, జనగాం వద్ద 163, సిరిసిల్ల వద్ద తెలంగాణ రాష్ట్ర రహదారి 11ఎ వద్ద ప్రధాన జంక్షన్లు నిర్మించనున్నారు. అలైన్‌మెంట్ మార్పు, హైవే వెడల్పు తగ్గింపు వంటి డిమాండ్లతో వారు నిరసనలు తెలియజేస్తున్నారు. తాజాగా ఎంపీ రఘునందన్ రావు నేతృత్వంలోని రైతుల బృందం కేంద్ర అధికారులను కలవగా.. అలైన్‌మెంట్ మార్పుపై వారు సానుకూలంగా స్పందించారు.

## ఇకపై ఆ డబ్బులు ఇవ్వరు..

ఏపీ: ఏపీలోని సాంఘిక సంక్షేమ గురుకులాలు, గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2025–26 విద్యా సంవత్సరం నుంచి కాస్మెటిక్స్ కోసం నగదుకు బదులుగా రెండు నెలలకోసారి 12 రకాల వస్తువులతో కూడిన కిట్‌ను అందించనున్నారు. బాలికలకు హెయిర్ బ్యాండ్, సబ్బులు, టూత్ పేస్ట్ వంటివి, బాలురకు క్షవరానికి డబ్బులు ఇవ్వనున్నారు. గతంలో తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో సమస్యలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఏపీ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకులాలు, గిరిజన ఆశ్రమ



పాఠశాలల్లో చదివే విద్యార్థులకు శుభవార్త చెప్పింది. ఇకపై కాస్మెటిక్స్ కోసం ఎదురుచూపులు ఉండవు.. కాస్మెటిక్స్ బదులుగా డబ్బులు కాకుండా.. 2025–26 విద్యా సంవత్సరం నుంచి రెండు నెలలకోసారి 12 రకాల వస్తువులతో కూడిన కిట్‌ను నేరుగా విద్యార్థులకే అందించనున్నారు. ఇప్పటివరకు నగదు రూపంలో ఇస్తున్న ఛార్జీలకు బదులుగా ఈ కొత్త విధానాన్ని తీసుకురానున్నారు. దీని ద్వారా విద్యార్థుల కష్టాలు తీరుతాయని అధికారులు భావిస్తున్నారు.

ప్రస్తుతం కాస్మెటిక్ ఛార్జీలను విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తున్నారు. దీనివల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు గుర్తించారు. ఈ సమస్యలపై అధ్యయనం చేయడానికి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కొన్ని లోపాలను గుర్తించి.. కొన్నిసార్లు సాంకేతిక కారణాల వల్ల డబ్బులు తల్లుల ఖాతాల్లో జమ కావడం లేదంటున్నారు. పిల్లలు చదివే గురుకులాలు ఇళ్లకు దూరంగా ఉండటం వల్ల డబ్బులు సకాలంలో అందడం లేదని.. దీనివల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ఆరేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు.

ఈ సమస్యల రాకుండా కమిటీ కొన్ని ప్రతిపాదనలు చేసింది.. అందుకే వస్తువులనే (కిట్‌ను) నేరుగా అందించాలని నిర్ణయించారు. సాంఘిక సంక్షేమ గురుకులాల అధికారులు టెండర్ల ద్వారా వస్తువులను సరఫరా చేయనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ద్వారా ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు వస్తువులను సరఫరా చేయించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. త్వరలోనే ఈ కొత్త



విధానం అమల్లోకి రానుంది. విద్యార్థులు ఇకపై ఎలాంటి ఇబ్బందులు అవసరం లేదంటున్నారు అధికారుల. ఈ మేరకు తరగతుల వారీగా ప్రభుత్వం అందిస్తున్న కాస్మెటిక్ ఛార్జీలకు తగిన విధంగా.. ఆ కిట్‌లో ఉండాల్సిన వస్తువుల ధరలను అంచనా వేశారు.. మొత్తం 12 రకాల వస్తువులను ప్రభుత్వం నియమించిన కమిటీ ప్రతిపాదించింది.

5 నుంచి ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థులను మూడు కేటగిరీలుగా అధికారులు విభజించారు. కాస్మెటిక్ ఛార్జీలకు సంబంధించి '5, 6 తరగతులకు 11 రకాల వస్తువులు, 7, 8, 9, 10 తరగతులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు 12 రకాల వస్తువులతో కూడిన కిట్' అందిస్తారు. బాలికలకు హెయిర్ బ్యాండ్, పౌడర్, సబ్బు, డిటర్జెంట్ సబ్బు, టూత్ పేస్ట్, టూత్ బ్రష్, టంగ్ క్లీనర్, కొబ్బరి నూనె, వాషింగ్ ఫౌడర్ (సర్ఫ్) రిబ్బన్, వ్యాజిలిన్, రబ్బర్ బ్యాండ్‌లను అందిస్తారు. అయితే బాలురకు కిట్‌తోపాటుగా.. ప్రతి నెలా క్షవరానికిగాను అదనంగా రూ.50 చొప్పున రెండు నెలలకు కలిపి రూ.100 ఇవ్వనుంది ప్రభుత్వం.

# జర్నలిస్టుల సమస్యలపై అవసర మైతే జంగ్ సైరన్

➤ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే

➤ నియమ నిబంధన లు మారిస్తే చూస్తూ ఊరుకోం

➤ మీడియా అకాడమీ చైర్మన్ సొంత జిల్లా నుంచే పోరాటం ప్రారంభిస్తాం

➤ నల్లగొండ జిల్లా టీయూడబ్ల్యూజె సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆస్కాని మారుతీ సాగర్







**నల్లగొండ, ఏప్రిల్ 29, మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన ఏడాదిన్నర కాలంగా జర్న లిస్టులు అనేకరకాల సమస్యలతో సతమతమ వుతున్నా రని తెలంగా ణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్న లిస్ట్ h-143 రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ఆస్కాన్ని మారుతి సాగర్ ఆందోళన వ్యక్తం చేశారు. జర్న లిస్టు లు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం త్వరలో జంగ్ సైరన్ ప్రకటిస్తామని వెల్ల డించా రు. నల్లగొండ జిల్లా టి యు డబ్ల్యూజే అధ్యక్షుడు గుండగోని జయశంకర్ అధ్యక్షతన బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన టియుడబ్ల్యూజే జిల్లా కార్య నిర్వా హక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర కోశాధికారి యోగానంద్, తేంజు అధ్యక్ష, కార్య దర్శులు విష్ణువర్ధన్ రెడ్డి, రమణ కుమార్, జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ లతో కలిసి ప్రసంగించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య నల్లగొండ జిల్లా కేంద్రంలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లోనే కొన సాగు తోందని, మీడియా అకాడమీ చైర్మ న్ సొంత జిల్లాలోనే ఇటువంటి పరి స్థితి నెలకొనడం బాధాకరమ న్నా రు. జర్నలిస్టులో ఇళ్ల స్థలాలతో పా టు ఇతరేతర ప్రధాన సమస్యల న్నింటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయి లో జర్నలిస్టులు ఎక్కడికక్కడ నిల దీత కార్యక్రమాలకు సిద్ధం కావాల ని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల అ క్రిడిటేషన్ కాల పరిమితి విషయం తో పాటు విధివిధానాల రూపకల్ప నలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. గడి చిన పది సంవత్సరాలలో మాజీ చైర్మన్ అల్లం నారాయణ నాయక త్వంలో కింది నుంచి పై స్థాయి వర కు విభాగాల వారీగా ప్రతి ఒక్క జర్నలిస్టు న్యాయం జరిగే విధంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తే అ దేదో రాష్ట్రాన్ని దివాలా తీయించే కార్యక్రమం మాదిరిగా చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేయడం ప్రస్తుత అ కాడమీలో ఉన్న వ్యక్తులకు సరైం దికాదని సూచించారు. ఇప్పటికైనా వ్యక్తిగత రాగాద్వేషా లను వీడి జ ర్నలిస్టు సంక్షేమమే కేంద్రంగా ప్రస్తు త అకాడమీ పెద్దలు పనిచేయాలని హితవు పలికారు. ఏది ఏమైనప్ప టికీ ఏ ఒక్క జర్నలిస్టుకు అక్రిడిటే షన్ విషయంలో ఎలాంటి జాప్యం కానీ అన్యాయం కానీ జరిగితే టి యుడబ్ల్యూజే చూస్తూ ఊరుకోద ని, సమరశీల పోరాటాలకు సన్నద్ధ మవుతామని హెచ్చరిం చారు.



**మే 31 టిజెఎఫ్ రజతోత్సవం కు తరలిరావాలి :**

తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సంవత్సరంలోకి అడుగుపెడుతు న్న సందర్భాన్ని పురస్కరించుకొని మే 31వ తేదీన టిజెఎఫ్ రజతోత్స వ సభ హైదరాబాద్ కేంద్రంగా నిర్వ హించ తలపెట్టినట్లు మారుతి సాగ ర్ తెలిపారు. నల్లగొండ జిల్లా జర్న లిస్టులు ప్రతి మండలం నుంచి ఒక వాహనం చొప్పున పెద్ద ఎత్తున తర లిరావడం ద్వారా టీజేఎఫ్ రజతో త్సవ సభలను జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తం గా టీయూడబ్ల్యూజే సభ్యత పరం గా గాని, కమిటీల నిర్మాణం పరం గా గాని పటిష్టవంతంగా ఉన్నందు న రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే అ ధికంగా నల్లగొండ జిల్లా నుంచి భా రీ సంఖ్యలో జర్నలిస్టు తరలివచ్చి సభను దిగ్విజయం చేయాలని కో రారు.

**టియుడబ్ల్యూజే నూతన కమిటీ ప్రకటన :**

నల్లగొండ జిల్లా టి యూడబ్ల్యూజే జిల్లా నూతన కమి టీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆ స్కాని మారుతిసాగర్ బుధవారం ప్రకటించారు.

గౌరవాధ్యక్షునిగా ఫహిమొద్దీన్, అధ్యక్షునిగా గుండ గోని జయశంకర్ గౌడ్, ఉపాధ్యక్షు లుగా జనార్దన్ రెడ్డి (సాక్షి ), శ్రీని వాస్ (డెక్కన్ క్రానికల్), ముడెం వెంకటరెడ్డి ( సివిఆర్) , బుస్సా శ్రీని వాస్ (నమస్తే తెలంగాణ), ఎ.శ్రీ ని వాస్ (ఆంధ్రజ్యోతి) గాలయ్య (సా క్షి), లక్ష్మీకాంత్ ( ఆంధ్రజ్యోతి) ప్రధాన కార్యదర్శిగా వీరస్వామి (వార్త ), ఉప ప్రధాన కార్యదర్శి గా శివప్రసాద్ (ఆంధ్రప్రభ) కార్యద ర్శు లుగా విజయ్ (సాక్షి), రాము(టీ న్యూస్), రామ సాయిలు(సాక్షి), దండ భాస్కర్ (టీవీ 5), వేణు (సా క్షి),గురుపాదం ( మన తెలంగాణ) మల్లేష్ (ఈనాడు), కార్యనిర్వహక కార్యదర్శులుగా అంజయ్య (జనం సాక్షి), మల్లే నాగిరెడ్డి (మనసాక్షి) స్పోర్ట్స్, కార్యక్రమాల అమలు కా ర్యదర్శిగా భాస్కర్ (పయోనీర్) కోశాధికారిగా నారాయణ(మన తెలంగాణ) కల్చరల్ కార్యదర్శిగా న ర్సింహా రావు(ఇండిపెండెంట్) గా నియమితులయ్యారు. అదే విధం గా, కార్యవర్గ సభ్యులుగా, నకిరేకం టి శ్రీనివాస్(నమస్తే తెలంగాణ), వి. లక్ష్మి నారాయణ (ఆంధ్రజ్యోతి) పాష ( నమస్తే తెలంగాణ), శ్రీనివా స్ రెడ్డి(టీవీ5), కొండల్ (నమస్తే తె లంగాణ), ప్రసన్న కుమార్ (నమస్తే తెలంగాణ), రాజు(టీ న్యూస్), సై దులు (సాక్షి), సతీస్ ( ప్రజాజ్యోతి ) శంకర్ ( న్యూస్ 18 ఛానల్), మీ సాల నరహరి, ఎస్ కే రహీం ( టీవీ 100) లను ప్రకటించారు.

ఇక టి యుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా నరేందర ( నమస్తేతెలంగాణ), సుధీర్ కుమార్ ( సాక్ష్యం), అన్నబోయిన మట్టయ్య ( అన్వేషి ), ఫణింధర్ ( వెలుగు) నియమితులయ్యారు. ఈ సమా వేశంలో ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్ష, కార్యద ర్శులు వెంకటరెడ్డి, సాల్వాది జాన య్య, వీడియో జర్నలిస్ట్ అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లి మల్లికార్జున్, శ్రీనివాస్ గౌడ్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున ముచర్ల విజయ్, ముచర్ల శ్రీనివాస్, మట్టయ్య, కొమ్ము గిరి, మారటి నర్సింహ, వెంకట మధు, హరి తదితరులు పాల్గొన్నారు.

## 2 నెలలుగా కనిపించని కొడుకు...



అనకాపల్లి: ఓ తల్లికి కొడుకంటే పంచప్రాణాలు.. కొడుకే జీవితం అనుకుంది.. కానీ రెండు నెలలుగా కొడుకు జాడలేదు. రోజూ ఉద్యోగానికి వెళ్లే కొడుకు సాయంత్రానికి ఇంటికి వచ్చేసేవాడు. కానీ ఆ రోజు రాలేదు.. కోడల్ని అడిగితే ఏదో సమాధానం చెప్పింది. రోజులు గడుస్తున్నాయి. ఇంకా వస్తాడు, ఇంకొచ్చేస్తాడు అని అనుకున్న ఆ తల్లికి ఎదురుచూపులే తప్ప కళ్లముందు కన్నకొడుకు కనిపించలేదు. ఇలా రెండు నెలలు ఎదురుచూసిన ఆ తల్లి.. ఇక నిరీక్షించలేకపోయింది. పోలీసులను ఆశ్రయించింది. అలా తనయుడిపై తపనతో ఆ తల్లి చేసిన ఫిర్యాదు.. సభ్య సమాజానికి తెలియకుండా మరుగున పడిన ఓ దారుణాన్ని బయటకు తెచ్చింది.

నేటి సమాజంలో పరిస్థితులు ఎలా దిగజారు తున్నాయో తెలిపే ఘటన ఇది. మానవ సంబంధాలలో నైతిక విలువలు ఎలా పతనమవుతు న్నాయో తెలిపే ఉదంతమిది. అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కనిపించకుండా పోయిన తనయుడి కోసం ఓ తల్లి మనసు పడిన ఆవేదన.. సభ్య సమాజానికి తెలియని ఓ ఘోరమైన విషయాన్ని బయటకు తెచ్చింది. తాము చేసిన ఘోరం ఎవరికీ తెలియదని.. తమకేమీ కాదని ధైర్యంతో ఉన్న నిందితుల ఆట కట్టించింది. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుణ్ని, అబద్ధాలతో సత్యాన్ని దాచలేమని మరోసారి నిరూపితం చేసింది.

అనకాపల్లి జిల్లా ఎలమంచిలికి చెందిన లోవరాజు అనే వ్యక్తి ఫిబ్రవరి నుంచి కనిపించడం లేదు. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి కొడుకు కనిపించకపోవటంతో లోవరాజు తల్లి కళావతి తల్లడిల్లిపోయింది. లోవరాజు ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేసేవాడు. రోజూ ఉద్యోగానికి వెళ్లే కొడుకు పెందలాడే సరికి ఇంటికి వచ్చేవాడు.. కానీ ఫిబ్రవరి 28వ తేదీ అలా జరగలేదు. కొడుకు ఇంటికి రాకపోవటంతో కోడలిని ప్రశ్నించింది కళావతి. అయితే పాత కేసులో లోవరాజును పోలీసులు తీసుకువెళ్లారని చెప్పింది లోవరాజు భార్య. దీంతో కళావతి కొడుకు ఎప్పుడొస్తాడా అంటూ ఎదురు చూడటం మొదలుపెట్టింది. అయితే రోజులు గడుస్తున్నా కొడుకు ఇంటికి రాకపోవటంతో ఆ తల్లి మనసు ఎందుకో కీడును శంకించింది. తిన్నగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది.. తన కొడుకు కనిపించడం లేదంటూ ఏప్రిల్ 28వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసింది కళావతి. దీంతో లోవరాజు కోసం పోలీసులు గాలించడం మొదలెట్టారు. ఈ క్రమంలోనే మిస్సింగ్ కేసులు, అనుమానాస్పద మృతి కేసుల గురించి ఆరా తీయటం మొదలెట్టారు.

**చేబ్రోలులో గుర్తు తెలియని మృతదేహం..**

లోవరాజు కనిపించలేదంటూ అతని తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో ఎలమంచిలి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తులో కాకినాడ జిల్లా చేబ్రోలు శివారు ప్రాంతంలో మార్చి మూడో తేదీన ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించినట్లు తెలిసింది. బైపాస్‌రోడ్డు పక్కన పంట బోదెలో మృతదేహం కనిపించిందని.. ఎవరో హత్యచేసినట్లుగా గుర్తించారు. చేబ్రోలు పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళావతి చెప్పిన వివరాలు.. చేబ్రోలులో మృతదేహం లభ్యమైన తేదీ దగ్గరగా ఉండటంతో పోలీసులకు అనుమానం కలిగింది. లోవరాజు వయసు, ఎత్తు, చేతికి ఉన్న రాగి కడియం, ఎర్రతాడు సహా ఇతరత్రా వివరాలతో మృతదేహం వివరాలను సరిచూశారు. ఈ క్రమంలో ఆ.మృతదేహం లోవరాజుదేనని ఎలమంచిలి పోలీసులు గుర్తించారు.

**అత్త అనుమానం.. కోడల్ని పట్టించింది..**

ఇక లోవరాజును హత్య చేసిన సంగతిని ఎలమ ంచిలి పోలీసులు అతని తల్లి కళావతికి తెలియజేశారు. ఎవరో తన కుమారుణ్ని హత్య చేశారని తెలిపారు. దీంతో ఆ తల్లి తల్లడిల్లిపోయింది. అయితే అంత బాధలోనూ తాను చూసిన ఓ ఘటనను పోలీసులకు చెప్పింది కళావతి.. ఆమె ఇచ్చిన ఆధారంతో పోలీసులు తీగలా గితే.. డొంక కదిలింది. అసలు నిందితులు వెలుగులోకి వచ్చారు.. లోవరాజు హత్య వెనుక జరిగిన ఘోరం వెలుగులోకి వచ్చింది. లోవరాజు భార్యకు శాలిపేటకు చెందిన ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో ఎలాగైనా లోవరాజు అడ్డుతొలగించుకోవాలని వారిద్దరూ నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే లోవరాజును హత్య చేసి.. శవాన్ని 80 కిలోమీటర్ల దూరంలోని చేబ్రోలు శివారు ప్రాంతంలో పడేశారు.

అయితే హత్య చేసిన తర్వాత మృతదేహాన్ని తరలించే సమయంలో లోవరాజు ఇంటి వద్ద రక్తపు మరకలు అయ్యాయి. ఆ రోజు ఈ మరకలకు గుర్తించిన కళావతి.. ఈ రక్తపు మరకలు ఏమిటని కోడలిని అడిగితే.. పిల్లి ఎలుకను చంపిందని ఆమె సమాధానం చెప్పింది. అదే నిజమని అత్తను నమ్మించింది. అయితే పోలీసులకు ఫిర్యాదు చేసిన సమయంలో ఈ రక్తపు మరకల విషయం కూడా కళావతి పోలీసులకు చేరవేసింది. దీంతో లోవరాజు భార్యను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తే.. ఈ హత్యోదంతం వెలుగుచూసింది.

## నేను చనిపోతే ఎమ్మెల్యే కావాలని నాతో ఉన్నవాళ్లే చూస్తున్నారు..

తాడేపల్లిగూడెం: జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను చనిపోతే బాగుండని, తనతో ఉన్నవాళ్లే కోరుకుంటున్నారని అన్నారు. ఉప ఎన్నికలు వస్తే ఎమ్మెల్యే కావాలని అనుకుంటున్నారని అన్నారు. తాను చనిపోయిన తర్వాత ఎమ్మెల్యే కావాలనుకోవటం పర్లేదు కానీ.. బతికు న్నప్పుడే చనిపోవాలని కోరుకోవటం ఏమిటంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి దయాదాక్షిణ్యాలతో ఎమ్మెల్యేను కాలేదన్న బొలిశెట్టి శ్రీనివాస్.. ప్రజామోదంతోనే నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజారిటీ దక్కిందని చెప్పుకొచ్చారు.

పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతో ఉన్న కొంతమంది నాయకులే తాను చనిపోవాలని కోరుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను చనిపోతే ఉప ఎన్నిక వస్తుందని.. అప్పుడు ఎమ్మెల్యే కావాలని కోరుకుంటు న్నారని, ఇది చాలా బాధకరమైన విషయం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తానేమీ వైసీపీ ఎమ్మెల్యేను కాదన్న బొలిశెట్టి శ్రీనివాస్.. తాను ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేనని చెప్పారు.



మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో తనకు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే టికెట్ వచ్చిందని.. ప్రజలు ఆశీర్వదించి నియోజకవర్గం చరిత్రలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించారని గుర్తుచేశారు.

ఎవరి త్యాగాల వల్ల తనకు ఎమ్మెల్యే సీటు రాలేదన్న జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.. మూడు పార్టీలు కలిపి తనకు విజయాన్ని కట్టబెట్టాయన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తున్నానని చెప్పారు. కొంతమంది అధికారులను ఇబ్బంది పెట్టి, బెదిరించాలని చూస్తున్నారని, అలాంటి పనులను సహించేది లేదని బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. అధికారులను కాపాడుకోవటం ఎమ్మెల్యేగా తన బాధ్యత అని చెప్పారు. కొంతమంది తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని మరో పిఠాపురం చేస్తామని అంటున్నారని.. తానేమీ చేతులకు గాజులు తొడుక్కుని కూర్చోలేదంటూ బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను స్థలాలు, పొలాలు పూడ్చలేదని.. తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కోసం పనిచేస్తున్నానని చెప్పారు. ఏ ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తను కూడా తాను ఇబ్బంది పెట్టడం లేదని.. ఎమ్మెల్యేగా తనకు గౌరవం ఇవ్వాలని కోరారు.

మరోవైపు బొలిశెట్టి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు.1981లో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ తర్వాత 1999లో తాడేపల్లిగూడెం మున్సిపల్ కౌన్సిలర్‌గా, ఫ్లోర్ లీడర్‌గా బొలిశెట్టి శ్రీనివాస్ పనిచేశారు. 2014లో టీడీపీలో చేరిన బొలిశెట్టి శ్రీనివాస్.. 2014 నుంచి 2019 వరకు మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేశారు. 2019లో జనసేన పార్టీలో చేరి.. తాడేపల్లిగూడెం జనసేన అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు నేపథ్యంలో తాడేపల్లిగూడెం సీటు జనసేనకు దక్కింది. దీంతో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన బొలిశెట్టి శ్రీనివాస్ వైసీపీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణపై 62492 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారిగా ఎమ్మెల్యే అయ్యారు.

## తల్లికి వందనం అప్పటి నుంచే



ఏపీ: ఏపీలోని టీడీపీ కూటమి ప్రభుత్వం మరో రెండు హామీల అమలుకు సిద్ధమైంది. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరిట హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ వంటి హామీలను టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేసింది. తాజాగా మే నెల నుంచి మరో రెండు పథకాలను అమలు చేసేందుకు సిద్ధమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మేరకు ప్రకటించారు.

మే రెండో తేదీన రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవం జరగనున్న సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభం జరగనుంది. ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్ స్థాయి నేతలతో చంద్రబాబు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మే నెల నుంచి అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభించనున్నట్లు చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు.

అన్నదాత సుఖీభవ పథకం విషయానికి వస్తే.. కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం కిసాన్ యోజనతో కలిపి దీనిని అమలు చేస్తామని టీడీపీ కూటమి ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా రూ.20 వేలు అందిస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. అందులో భాగంగా పీఎం కిసాన్ యోజనతో కలిపి మూడు విడతలుగా ఈ రూ.20 వేలు సాయం అందించనున్నారు. ఇందులో కేంద్రం వాటా రూ.6000, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.14000 ఉండనుంది. మూడు విడతల్లో ఈ సాయాన్ని రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేయనున్నారు.

మరోవైపు తల్లికి వందనం పథకం కింద పిల్లలను పాఠశాలలకు పంపిస్తే ఏటా రూ.15000 అందిస్తామని టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. ఇంట్లో ఎంతమంది స్కూలుకు వెళ్లే విద్యార్థులు ఉంటే అందరికీ ఏటా రూ.15000 చొప్పున అందిస్తామని హామీ ఇచ్చింది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో.. మే నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే తెలిపింది. తాజా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కూడా ఇదే విషయంపై క్లారిటీ ఇచ్చారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.